WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 163 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 6 జూన్ 2025 | వెల : 2-00



### క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులో..

## పోలీసు కస్టడీకి కాకాణి

### 3 రోజుల విచారణకు నెల్లూరు ఎస్సీ, ఎస్టీ కోర్టు అనుమతి

### బెయిల్ పిటిషన్‌పై విచారణ 9కి వాయిదా

స్వర్ణసాగరం నెల్లూరు

క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పోలీసు కస్టడీలో విచారించేందుకు కోర్టు అనుమతి మంజూరుచేసింది. మూడ్రోజుల పాటు విచారణ జరిపేందుకు వారిని పోలీసు కస్టడీకి ఇస్తూ నెల్లూరు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ న్యాయస్థానం గురువారం తీర్పు వెలువరించింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి కాకాణిని పోలీసులు తమ కస్టడీకి తీసుకుంటారు. రోజూ సాయంత్రం 5 గంటల వరకూ న్యాయవాది సమక్షంలో ఆయన్ను ప్రశ్నిస్తారు. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులో ఆయన ఏ4గా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిని పోలీసులు విచారించారు. వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా కాకాణిని విచారించాలని భావించారు. ఇందుకోసం పలుమార్లు నోటీసులు జారీ చేసినా ఆయన హాజరు కాలేదు. పైగా తప్పించుకుని తిరిగారు. బెంగళూరు శివార్లలో చింతామణి ప్రాంతంలోని వెంకటపురం గ్రామంలో మకాం వేసి ఉండగా.. గత నెల 25వ తేదీ రాత్రి పోలీసులు అరెస్టుచేశారు. నెల్లూరు కోర్టులో హాజరుపరచగా.. జ్యుడీషియల్ రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. కాగా.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టులో కాకాణి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 9న విచారణ జరుగనుంది.




- చెట్లు నరకడం దుర్మార్గం
- గత ప్రభుత్వం ఐదేళ్లూ అదే పనిచేసింది: ముఖ్యమంత్రి
- నాటి సీఎం హెలికాప్టర్లో వెళ్తున్నా కింద ఉన్న చెట్లు నరికేవారు
- కొన్ని దేశాల్లో హత్యానేరంతో సమానం
- వాటిని పెంచని వారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా?
- ఇక రాష్ట్రంలో గ్రీన్, సర్క్యులర్ ఎకానమీ
- 2029 నాటికి 37% పచ్చదనం లక్ష్యం
- సీడ్ రాఖీతో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహదపడాలి
- పర్యావరణ దినోత్సవాన బాబు పిలుపు
- చెట్లే మనిషికి ఆధారం.. అనవాళ్లు: పవన్
- అమరావతిలోని అనంతవరంలో మొక్కలు నాటిన సీఎం, డిప్యూటీ సీఎం

స్వర్ణసాగరం గుంటూరు

'చెట్లు పెంచడం బాధ్యత.. వాటిని నరకడం దుర్మార్గం. దురదృష్టం కొద్దీ గత ఐదేళ్లూ చెట్లు నరకడం తప్ప నాటడం తెలియని ప్రభుత్వం ఉంది. అప్పటి సీఎం పైన హెలికాప్టర్లో వెళ్తుంటే కింద చెట్లు నరికేసేవారు. అలా చేస్తే కొన్ని దేశాల్లో జైలుకు పంపుతారు. మనిషిని చంపినట్లుగానే ఆ దేశాల్లో భావిస్తారు. అంత కఠినంగా శిక్షిస్తారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చెట్లను పెంచడం తెలియనివారు స్వచ్ఛమైన గాలిని ఆశించవచ్చా అని ప్రశ్నించారు. అందుకే ప్రతి ఒక్కరూ కనీసం పది మొక్కలు నాటాలని.. వాటిని పెంచి సంరక్షించాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజధాని అమరావతిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో గురువారం వన మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏడీసీఎల్ పార్కులో ముఖ్యమంత్రి.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటారు. సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. 21న ప్రధాని ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నామని, అక్కడ ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నీస్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని.. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు.

### ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే..

### ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా...

వ్యర్థాలను పునరుత్పాదక వనరులుగా వినియోగించుకుంటూ రాష్ట్రాన్ని కాలుష్యరహితంగా మార్చే గ్రీన్ అండ్ సర్క్యులర్ ఎకానమీని అమలు చేస్తాం. వచ్చే నాలుగేళ్లలో 37 శాతం, 2047 నాటికి 50 శాతం పచ్చదనాన్ని సాధించి.. ప్రపంచానికే ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తాం. గుంటూరు, విశాఖలో చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో వేస్ట్ కంపోస్టు కేంద్రాలు నెలకొల్పాం. రీసైక్లింగ్ కింద ఇప్పటికే 87 మున్సిపాలిటీల్లో 157 రెడ్యూస్, రీ-యూజ్, రీసైకిల్ సెంటర్లు ఏర్పాటు చేశాం. కుళ్లిన చికెన్ పునర్వినియోగించి హై ప్రొటీన్ ఉత్పత్తుల తయారీకి ఉపయోగించవచ్చు.

- మిగతా3లో



### కర్ణాటక ప్రభుత్వానికి

## హైకోర్టు వార్నింగ్

- తొక్కిసలాటను సుమోటగా తీసుకున్న కోర్టు
- కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారు
- ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలి

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం



- కోటి మొక్కలు నాటి.. వాటిని సంరక్షించడమే తమ లక్ష్యం
- ఒకప్పుడు ఇంటి చిరునామాకు మొక్కలు, చెట్లు ఆనవాళ్లుగా ఉన్నాయి
- ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారు
- పర్యావరణ పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

### రాష్ట్రవాప్తంగా వైఎస్సార్‌సీపీ

## రౌండ్ టేబుల్ సమావేశాలు



- ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలి
- కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలకు ప్రజల నుంచి విశేష స్పందన
- "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
- విద్యార్థులు, మహిళలు, యువత, రైతులు ఇలా ప్రతి ఒక్కరికి సంబంధించి ఈ రౌండ్ టేబుల్ సమావేశాల్లో చర్చ జరగాలి
- కూటమి ప్రభుత్వ అరాచక పాలన ద్వారా రాష్ట్రం ఎలా నష్టపోయిందనేది చెప్పగలగాలి.



### 'పహల్గాం' దోషులను

## ఇంకా పట్టుకోలేదు

- కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్
- అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదు
- ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు



### మావోయిస్టు పార్టీకి

## మరో ఎదురుదెబ్బ

- కాల్పుల్లో అగ్రనేత మృతి
- బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహ అలియాస్ సుధాకర్ మృతి
- పరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు



### జగన్ ప్రభుత్వంలో


## డీసీసీబీల్లో భారీగా అవినీతి

- ఐదేళ్లు డీసీసీబీలని అవినీతిలో కురుకుపోయేలా చేశారు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కూటమి ప్రభుత్వంలో డీసీసీబీల్లో అవినీతిపై హౌస్ కమిటీ నియమించి విచారణ చేయిస్తున్నాం
- నకిలీ పాస్ పుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారు
- వారందరిపై విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశాం
- డీసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశాం

స్వర్ణసాగరం గుంటూరు

గత జగన్ ప్రభుత్వంలోని ఐదేళ్లు డీసీసీబీలని అవినీతిలో కురుకుపోయేలా చేశారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. గుంటూరు, విజయవాడ డీసీసీబీల్లో భారీగా అవినీతికి పాల్పడ్డారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వంలో డీసీసీబీల్లో అవినీతిపై హౌస్ కమిటీ నియమించి విచారణ చేయిస్తున్నామని చెప్పారు. నకిలీ పాస్ పుస్తకాలతో అక్రమంగా కోట్ల రుణాలు తీసుకున్నారని - మిగతా3లో

### అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే: ఢిల్లీ హైకోర్టు



- ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం
- డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదు

# నేటి నుంచే మెగా డీఎస్సీ

- 30 వరకు రోజూ 2 సెషన్లలో పరీక్షలు
- గంటన్నర ముందే కేంద్రాల్లోకి అనుమతి
- హాల్ టికెట్, ఫొటో గుర్తింపు కార్డు
- తప్పనిసరి.. పెన్నులకు అనుమతి
- పేపర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం




స్వర్ణసాగరం అమరావతి

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా మెగా డీఎస్సీ-2025 పరీక్షలు శుక్రవారం ప్రారంభమవుతున్నాయి. ఈ నెల 30 వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్షలకు పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లూ చేసింది. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. పీజీటీ, ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు మూడు గంటలు, మిగిలిన పోస్టులకు రెండున్నర గంటల సమయం కేటాయించారు. పీజీటీ, ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు టెట్ ఉండదు కనుక వంద మార్కులకు పరీక్షలు నిర్వహిస్తారు. 200 ప్రశ్నలుంటాయి. మిగిలిన స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, టీజీటీ పోస్టులకు 80 మార్కులకు, 160 ప్రశ్నలతో పరీక్షలు ఉంటాయి. వీరికి టెట్ మార్కుల వెయిటేజీ ఉంటుంది. డీఎస్సీ పరీక్షల్లో మైనస్ మార్కులు ఉండవు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి 12గంటల వరకు, 9.30 నుంచి 12గంటల వరకు... మధ్యాహ్నం 2 నుంచి 5గంటల వరకు, 2.30 నుంచి 5గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం పరీక్షకు 9గంటలు, మధ్యాహ్నం పరీక్షకు 2గంటల కల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు చెబుతున్నారు. 90 నిమిషాల ముందే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో సహా అభ్యర్థులు ఎలాంటి వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకెళ్లకూడదు. పెన్నులను మాత్రమే అనుమతిస్తారు. రఫ్ వర్క్ కోసం పేపర్లు లాంటివి తీసుకురావద్దని, అడిషనల్ షీట్లు తామే అందజేస్తామని అధికారులు స్పష్టంచేశారు. హాల్ టికెట్‌తో పాటు ఫొటో గుర్తింపు కార్డు కచ్చితంగా ఉండాలి. రోజుకు రెండు సెషన్లలో కలిపి గరిష్ఠంగా 40వేల మంది పరీక్షలు రాసే అవకాశం ఉంది.

### 154 పరీక్షా కేంద్రాలు: కన్వీనర్

మెగా డీఎస్సీకి 154 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వాటిలో 137 రాష్ట్రంలో, 17 బయటి రాష్ట్రాల్లో ఉన్నాయన్నారు. 16,347 పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు... 5,77,675 దరఖాస్తులు చేసుకున్నారన్నారు. 87.8 శాతం మంది అభ్యర్థులకు తొలి ఆప్షన్ పెట్టుకున్న జిల్లాలోనే పరీక్షా కేంద్రాలు కేటాయించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ టీవీ నిఘా

# కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు వార్నింగ్




**బెంగళూరు :** ఆర్సీబీ ఐపీఎల్ ట్రోఫీ విజయాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం విషాదంతో ముగిసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటపై హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. ప్రభుత్వంపై సీరియస్ అయ్యింది. కనీస వసతులు లేకుండా ఈవెంట్ ఎవరు ఎలా నిర్వహించారని ప్రశ్నించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ విజయోత్సవ వేడుకల సందర్భంగా బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాటపై కర్ణాటక హైకోర్టు బుధవారం అధికారిక విచారణ ప్రారంభించింది. ఈవెంట్ల క్రమం, భద్రతా సన్నద్ధత, జనసమూహ నిర్వహణ ప్రణాళికలు, ఈవెంట్ నిర్వాహకులు, అధికారుల మధ్య సమన్వయాన్ని వివరిస్తూ వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రాథమిక దర్యాప్తు తర్వాత వివరాలు వెల్లడించాలని పేర్కొంది. అందుకు ఐదు రోజుల సమయం ఇస్తూ కోర్టు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్ బెంగళూరు యాజమాన్యం ఇరుక్కుంది. తొక్కిసలాట జరగడానికి కొన్ని గంటల ముందు ఖీఅః యాజమాన్యం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పోస్ట్ పెట్టింది. దీనిపై ఇప్పుడు దర్యాప్తు జరుగుతుంది. మరోవైపు దర్యాప్తులో భాగంగా కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఖూఅం) సీనియర్ సభ్యుల్ని కూడా ప్రశ్నించనున్నారు. సన్మాన వేడుకను ప్లాన్ చేయడంలో వారి పాత్రను ఇప్పుడు బెంగళూరు పోలీసులు మెజిస్ట్రీరియల్ దర్యాప్తు ప్యానెల్ సమీక్షిస్తోంది. జూన్ 4న మధ్యాహ్నం 3:14 గంటలకు, ఖీఅః అధికారిక ఖాతా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. సాయంత్రం 5 గంటలకు విధానసౌధ నుంచి చిన్నస్వామి స్టేడియం వరకు విక్టరీ పరేడ్ ప్రారంభమవుతుందని ధృవీకరిస్తుంది అందులో పేర్కొన్నారు. స్టేడియం లోపల సన్మాన కార్యక్రమం జరుగుతుందని కూడా చెప్పారు. ఉచిత పాస్‌ల కోసం లింక్ కూడా ఇచ్చారు. అభిమానులు పోలీసు మార్గదర్శకాలను పాటించాలని అభ్యర్థించారు. ఆ పోస్ట్‌లో, "విజయోత్సవ కవాతు తర్వాత చిన్నస్వామి స్టేడియంలో వేడుకలు జరుగుతాయి. అభిమానులు అందరూ రోడ్ షోను ప్రశాంతంగా ఆస్వాదించగలిగేలా పోలీసులు , ఇతర అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని అభ్యర్థిస్తున్నాము. ఉచిత పాస్‌లు (పరిమిత ప్రవేశం) బష్ట్రనీజూ. తీనీఎజీశ్రీఇఞ్జఢజీశ్రీశ్రీవనిణవతీబ. ఇనీఎలో అందుబాటులో ఉన్నాయి." అని వెల్లడించారు.

**కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనలో 11 మంది అభిమానులు మరణించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో, మృతుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆర్సీబీ యాజమాన్యం ముందుకు వచ్చింది. మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని ఆర్సీబీ తమ అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించింది. ఈ ఘటనలో గాయపడిన వారికి కూడా అండగా నిలవాలని ఆర్సీబీ నిర్ణయించింది. వారి చికిత్స ఖర్చుల నిమిత్తం 'ఆర్సీబీ కేర్స్' పేరిట ప్రత్యేకంగా నిధులు సేకరించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఇదిలా ఉండగా, కర్ణాటక ప్రభుత్వం కూడా ఈ దుర్ఘటనపై తక్షణమే స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై ఆర్సీబీ యాజమాన్యం తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట వార్త వినిగ్భ్రాంతికి గురయ్యాం. మృతుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మా అభిమానులందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాం" అని ఆర్సీబీ తమ ప్రకటనలో పేర్కొంది. మీడియా కథనాల ద్వారానే ఇది తమ దృష్టికి వచ్చిందని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని తెలిపింది."మాకు ప్రతి ఒక్కరి క్షేమం అత్యంత ముఖ్యం. ఈ దుర్ఘటన గురించి తెలిసిన వెంటనే మా కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకున్నాం. బాధిత కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. స్థానిక అధికారులకు మా పూర్తి సహకారం అందిస్తాం. ఈ కష్ట సమయంలో మాకు మద్దతుగా నిలిచే వారికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం, దయచేసి అందరూ సురక్షితంగా ఉండండి" అని ఆర్సీబీ యాజమాన్యం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో అభ్యర్థించింది.

# అలా చేయడం విద్యార్థిని మానసికంగా వేధించడమే



**దిల్లీ:** దేశ రాజధానిలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యంపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లి దండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. "కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. అలా చేయడం ద్వారా విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించకూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం. సామాన్యుడి ప్రాణం విలువ చాయ్ కప్పు కంటే చౌకనా?.. 'తొక్కిసలాట'పై హర్ష్ గోయెంకా పోస్ట్ డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువుతో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబంధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుంది" అని న్యాయస్థానం పేర్కొంది.

## 4,866కు యాక్టివ్ కేసులు.. ఏడుగురు మృతి



**న్యూఢిల్లీ :** దేశంలో కోవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 1,238 కొత్త కేసులు నమోదు కాగా, ఏడుగురు మృతి చెందారు. దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కి చేరింది. కోవిడ్-19 కారణంగా మహారాష్ట్రలో ముగ్గురు,ఢిల్లీలో ఇద్దరు, కర్ణాటకలో ఇద్దరు మృతి చెందారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం కేరళలో కొత్తగా 114 కేసులు నమోదయ్యాయి. దేశంలో అత్యధికంగా కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలలో కేసులు నమోదయ్యాయి. కేంద్రం గురువారం దేశవ్యాప్తంగా కోవిడ్ మాక్ డ్రిల్ నిర్వహించనుంది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలలోని ఆసుపత్రుల సంసిద్ధతను తనిఖీ చేయనుంది. వైద్యాధికారులు ఆక్సిజన్ సరఫరా, అవసరమైన మందుల ఏర్పాట్లను పరిశీలించనున్నారు. అలాగే దేశంలోని ప్రధాన ఆసుపత్రులలో వెంటిలేటర్ల లభ్యతను అంచనా వేయనున్నారు. ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందిన ఎన్‌బీ .1.8.1 ఉప-వేరియంట్ కోవిడ్-19 కేసుల పెరుగుదల కారణమని వైద్యులు చెబుతున్నారు.

# శర్మిష్ట పనోలికి మధ్యంతర బెయిల్



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసిన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ట పనోలికి కోల్‌కతా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ. 10,000 పూచీకత్తు(బెయిల్ బాండ్) సమర్పించాలని ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది. 'లా' విద్యార్థిని అయిన 22 ఏళ్ల శర్మిష్టని కోల్‌కతా పోలీసులు గత వారం గుర్గాంలో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆమెను కోల్‌కతా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఈ వారం ప్రారంభంలో కోర్టు పనోలికి మధ్యంతర బెయిల్ నిరాకరించింది. 'చూడండి, మనకు వాక్ స్వాతంత్ర్యం ఉంది. కానీ దాని అర్థం మీరు ఇతరులను బాధపెట్టడానికి కాదు. మన దేశం వైవిధ్యమైనది, వివిధ కులాలు, మతాలు, మతాలకు చెందిన వ్యక్తుల గురించి వ్యాఖ్యలు చేసేప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలి'. అని జస్టిస్ పార్థ సారథి ఛటర్జీ అన్నారు. పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో శర్మిష్టపై దాఖలైన ఫిర్యాదులో ఎటువంటి నేర ప్రవృత్తి లేదని పనోలి తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ఇండియా-పాకిస్థాన్ అంతటా సోషల్ మీడియాలో మాటల యుద్ధం జరిగిందని.. వీరిలో ఎక్కువమంది పర్యాటకులని ఆయన కోర్టుకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఇలా ఉండగా, పనోలి అరెస్టు పశ్చిమ బెంగాల్ తోపాటు, యావత్ దేశంలో రాజకీయ వివాదానికి దారితీసింది. బెంగాల్‌లో ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శర్మిష్ట పనోలి అరెస్టును "సెలెక్టివ్ ఎన్‌ఫోర్స్‌మెంట్"గా అభివర్ణించింది. అంతేకాదు, కోల్‌కతా పోలీసులు తొందరపాటుతో వ్యవహరించారని ఆరోపించింది. అటు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా శర్మిష్ట అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తాను శర్మిష్టకు అండగా ఉంటానని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## కొడుకు మృతిపై తల్లడిల్లిన తల్లి
## కన్నీటి పర్యంతమైన డిప్యూటీ సీఎం



ఐపీఎల్ 2025లో టైటిల్ దక్కించుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవంలో తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. బెంగళూరులోని విధాన సౌధా, చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో జరిగిన తొక్కిసలాటలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద సమయంలోఅనేక హృదయవిదారక దృశ్యాలు, కథనాలు అందర్నీ కలచి వేస్తున్నాయి. ముఖ్యంగా క్రికెట్ మీద పిచ్చితో, తమ అభిమాన క్రికెటర్లను చూడాలన్న ఆశతో వచ్చిన యువకులు ప్రాణాలు కోల్పోవడం యావత్ క్రికెట్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురించేసింది. ఇది ఇలా ఉంటే "పోస్ట్‌మార్టం చేయకుండానే తన కొడుకు మృతదేహాన్ని ఇవ్వాలని బిడ్డను కోల్పోయిన తల్లి వేడుకుంది. దీనిపై ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ భావోద్వేగానికి లోనయ్యారు. తల్లి బాధను అర్థం చేసుకోగలం. కానీ అది చట్టపరమైన ప్రక్రియ అంటూ శివకుమార్ కన్నీటి పర్యంతమయ్యారు. నిన్న బెంగళూరులో జరిగిన తొక్కిసలాటలో ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన తండ్రిని ఓదార్చడం ఎవ్వరి తరమూ కాలేదు. "కనీసం నా కొడుకు మృతదేహాన్ని నాకు ఇవ్వండి. పోస్ట్‌మార్టం చేయవద్దు, ముక్కలుగా కోయ వద్దు.." అంటూ అధికారులను వేడుకున్నాడు. తనకు తెలియకుండానే వచ్చాడు.. ఇప్పుడు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎవ్వరొచ్చినా నా బిడ్డను తీసుకురాలేరు అంటూ కన్నీరుమున్నీరయ్యాడు కేంద్ర మంత్రి శోభా కరండ్లజే శివకుమార్ వెంటనే రాజీనామా చేయాలని తొక్కిసలాటపై దర్యాప్తు చేయడానికి హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన నేపథ్యంలో శివకుమార్ స్పందించారు. ఈ విషాదంపై బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కాగా సంఘటన జరిగిన వెంటనే డిప్యూటీ సీఎం క్షమాపణలు చెప్పారు. 35వేల మంది కూర్చునే సామర్థ్యం ఉన్న స్టేడియంలో భారీ జనసమూహం సరిపోలేదన్నారు. మరోవైపు ఊహించని దానికంటే సుమారు 8 లక్షల మంది జనం రావడంతోనే ప్రమాదం జరిగిందని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర తెలిపారు. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. అలాగే ఈ విషయంపై మెజిస్ట్రీరియల్ దర్యాప్తునకు ఆదేశించినట్టు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ప్రకటించారు.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



**చత్తీస్‌గఢ్:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నరసింహ అలియాస్ సుధాకర్ మృతిచెందారు. గురువారం ఉదయం నుంచి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు జరుగుతున్న ఎదురుకాల్పుల్లో సుధాకర్ మృత్యువాత పడ్డారు. ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్టల పేరుతో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం చర్యలు చేపట్టింది. తమతో చర్చలు జరపాలనే మావోయిస్టు పార్టీ ఇదివరకే విజ్ఞప్తి చేసినా అ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీలో సభ్యుడిగా ఉన్న హిడ్మాను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా, తాజాగా మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ తగిలినట్లయ్యింది. కేంద్ర కమిటీలో కీలక సభ్యుడిగా ఉన్నారు సుధాకర్. అయితే గత ఆరు నెలల్లో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మృతిచెందారు. సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభు త్వంతో జరిగిన చర్చల్లో సుధాకర్ పాల్గొన్నారు. కాగా, వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టుల లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అనేక ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఇందులో ఆపరేషన్ కగార్ ఒకటి. ఇది గతేడాది నుంచి ఊపందుకోగా, ఈ ఆపరేషన్ అనేక మంది మావోయిస్టుల కీలక నేతలు హతమయ్యారు. దేశ వ్యాప్తంగా మావో?యిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం తన చర్యలను ముమ్మరం చేసింది. ఇదిలా ఉంచితే, మావోయిస్టులపై కేంద్ర చేపడుతున్న చర్యలకు నిరసనగా జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది మావోయిస్టు కేంద్ర కమిటీ. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌కు నిరసనగా బంద్?కు పిలుపునిచ్చింది. అదే సమయంలో జూలై 11 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ అమరుల స్మారక సభలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది.

## 'పహల్గాం' దోషులను ఇంకా పట్టుకోలేదు



**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి ఇప్పటికీ న్యాయం జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు జైరాం రమేశ్ అన్నారు. అమాయక ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రవాదులను ఇంకా పట్టుకోలేదన్నారు. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసేందుకు శుక్రవారం కశ్మీర్‌కు వెళ్లనున్న నేపథ్యంలో జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఇదే ఉగ్రమూక.. 2023 డిసెంబర్‌లో పూంఛ్‌లో, 2024 అక్టోబర్‌లో గుల్మార్గ్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడుల్లోనూ పాల్గొన్నట్లు కొన్ని నివేదికలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు.


**న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీకి మధ్యంతర బెయిల్**

ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన ఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రంతికి గురింది. దీనికి ప్రతీకారంగా ఉగ్రవాదుల పీచమణిచేందుకు భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే.

మా కలం - ప్రజాస్వామ్య బలం
RNI No: APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశాలు



**తాడేపల్లి:** వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్లు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించింది. చంద్రబాబు పాలన ఏడాది వైఫల్యాలు, వైఎస్ జగన్ తీసుకొచ్చిన వివిధ కార్యక్రమాలను నిర్వీర్యంపై వివిధ రంగాల ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వ ఏడాది వైఫల్యాలపై వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నా.. ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ పోరాటాలకు కొనసాగింపుగా ఈ నెలాఖరిలోగా ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిద్దాం" అని సజ్జల పిలుపునిచ్చారు. "ఈ సమావేశాల్లో కీలక రంగాలకు సంబంధించి గతంలో వైఎస్ జగన్ పాలన, ఈ ఏడాదిలో ఏ విధంగా నాశనం చేశారనేది, ఒక్కో రంగాన్ని ఎలా నిర్వీర్యం చేశారనేది చెప్పాలి. వ్యవస్థలు నాశనం చేయడం, ఏ విధంగా అరాచకం చేస్తున్నారనేది, ప్రభుత్వ వైఫల్యాలపై స్పష్టంగా చర్చ జరిగి ప్రజల్లోకి వెళ్ళాలి. విద్యార్థులు, మహిళలు, యువత, రైతులు ఇలా ప్రతి ఒక్కరికి సంబంధించి ఈ రౌండ్ టేబుల్ సమావేశాల్లో చర్చ జరగాలి. కూటమి ప్రభుత్వ అరాచక పాలన ద్వారా రాష్ట్రం ఎలా నష్టపోయిందనేది చెప్పగలగాలి. రెడ్‌బుక్ పాలన పేరుతో చేస్తున్న అరాచకాలు ఇలా అన్నీ బయటికి రావాలి" అని సజ్జల చెప్పారు. ఉమ్మడి 13 జిల్లాల ప్రధాన కేంద్రాల్లో 13 రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేద్దాం. ఆయా రంగాల్లోని నిష్ణాతులు, మేధావులు, సివిల్ సొసైటీ సభ్యులు, రిటైరైన అధికారులు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, సోషల్ వర్కర్‌లు, రైతుసంఘం నాయకులు, అనుభవమన్న తటస్థులు ఇలా అందరినీ భాగస్వామ్యం చేద్దాం" అని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వేంపల్లి సతీష్ రెడ్డి, పూడి శ్రీహరి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, పార్టీ కేంద్ర కార్యాలయ ఇంఛార్జ్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ ఈ రౌండ్ టేబుల్ సమావేశాలను విజయవంతం చేద్దామన్నారు.

# ప్రతి ఒక్కరూ పది మొక్కలు మొక్కలు నాటండి





-మొదటిపేజీ తరువాయి

అలా ప్రతి వ్యర్థాన్ని తిరిగి వినియోగంలోకి తెచ్చి కాలుష్యరహిత సమాజాన్ని పొందడమే సర్క్యులర్ ఎకానమీ. రాష్ట్రంలో 37,421 చ.కిలోమీటర్ల పరిధిలో అడవులున్నాయి. రాష్ట్ర విస్తీర్ణంలో ఇది 23 శాతం. అటవీయేతర ప్రాంతంలోని పచ్చదనంతో కలిపి 30.05 శాతం పచ్చదనం ఉంది. దానిని 2047 నాటికి 50 శాతానికి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఒక్క రోజే కోటి చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్నిస్తోంది. వచ్చే పర్యావరణ దినోత్సవం నాటికి 5.58 కోట్ల మొక్కలు పెంచాలని సంకల్పించాం. 50 శాతం పచ్చదనం సాధించడంలో ఆడబిడ్డల పాత్ర కీలకం. అన్నదమ్ముల నక్షత్రాలకు చెందిన మొక్కల విత్తనాలతో తయారు చేసిన సీడ్ రాఖీలను వారంతా కట్టాలి. వాటిని నాటేలా ప్రోత్సహించాలి. మియావాకీ తరహా గార్డెన్లు, అనేక దేశాల గార్డెన్లు అమరావతిలో పెంచుతాం. చైనీస్, కొరియా, జపాన్ గార్డెన్లను ఇక్కడ రూపొందిస్తాం.

**ఇంటి అడ్రసకు నాడు చెట్లే ఆనవాళ్లు: పవన్ కల్యాణ్**

తమ చిన్నతనంలో ఇంటి అడ్రస్ చెప్పే సమయంలో ఆ ఇంటికి దగ్గరలో ఉన్న చెట్లను ఆనవాళ్లుగా చెప్పేవాళ్లమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. ఆ విధంగా చెట్లు మనిషికి ఆధారమే కాకుండా.. మనిషికి ఆనవాళ్లుగా కూడా నిలిచాయన్నారు. ఫారెస్ట్ మ్యాన్ అంకారావు కృషిని, సంకల్పాన్ని కొనియాడారు. ఆయన గురించి తెలుసుకుంటున్న కొద్దీ ఆసక్తిగా ఉందని చెప్పారు. ఆయనలా తాను కూడా కోటి మొక్కలు నాటాక సగర్వంగా మాట్లాడతానని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్య, ఏడీసీ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఏకే నాయక్ తదితరులు పాల్గొన్నారు.




**అటవీశాఖ సలహాదారుగా అంకారావు**

వనజీవి రామయ్య తన జీవితమంతా ఊరూరా తిరిగి మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. ఆయన అందరికీ స్ఫూర్తి. నా చిన్నతనంలో మా గ్రామంలో కేశవయ్యనాయుడు అనే సామాజిక కార్యకర్త కూడా అడవులు నరక్కుండా తీసుకున్న చర్యలు, నన్ను భాగస్వామిని చేసిన తీరు నాలో స్ఫూర్తి నింపాయి. నీరు-చెట్టు, వనం-మనం, ఇంకుడుగుంతలు వంటి కార్యక్రమాలు చేపట్టాను. నల్లమల సంరక్షణకు జీవితాన్ని అంకితం చేసి మూడు దశాబ్దాలుగా నల్లమలలో ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేసి, కోట్లాది విత్తన బందలు వేసిన 'ఫారెస్ట్ మ్యాన్' కొమెర అంకారావు కృషి శ్లాఘనీయం. ఆయన్ను రాష్ట్ర అటవీశాఖ సలహాదారుగా నియమిస్తున్నాం.

# మంత్రులకు సుతి మెత్తని క్లాస్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రులు మాట్లాడే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల మధ్య సమన్వయం కొరవడితే నవ్వుల పాలవుతామని, ఒకే అంశంపై మాట్లాడేటప్పుడు అందరూ ఒకే విధంగా మాట్లాడితే ప్రజల్లోకి సరైన పద్ధతిలో వెళుతుందని చంద్రబాబు అన్నారు. అంతే తప్ప ఎవరికి వారు ఒకే అంశంపై వేర్వేరు విధంగా మాట్లాడితే ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత పెంచుకునే అవకాశముందని చెప్పారు. అందుకే మాట్లాడే ముందు మంత్రులు సబ్జెక్ట్ పై అవగాహనకు వచ్చి మాట్లాడాలని, సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా మంత్రులందరూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారుకొందరు మంత్రుల పనితీరును... అయితే మంత్రులు ఇంకా పనితీరును మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని, కేవలం శాఖపరమైన విషయాలు మాత్రమే కాకుండా పార్టీ సంబంధిత విషయాలను గ్రౌండ్ లెవెల్లో ఏం జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుని తమకు కేటాయించిన జిల్లాల్లో పరిస్థితులను తమకు తెలియజేయాలని కోరారు. అలాగే కార్యకర్తలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని కూడా చంద్రబాబుఅన్నారు. ఈ ఏడాదిలో అనేక మంది కొత్తగా మంత్రి పదవులు చేపట్టారని, వచ్చేఏడాదికి పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని చంద్రబాబు సూచించారు. చాలా మంది మంత్రుల పనితీరు బాగుందని, అయితే కొందరు మాత్రం కొంత తమ వ్యవహారశైలితో పాటు పనితీరులో కూడా మార్పులు చేసుకోవాలని ఆయన అన్నారు... ప్రత్యర్థి పార్టీ నేతల అరెస్ట్ ల గురించి ఆలోచించవద్దని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసి ఉంటే ఖచ్చితంగా అరెస్ట్ అవుతారని చంద్రబాబు తెలిపారు అది జగన్ అయినా మరొకరయినా ఒకటే న్యాయం ఉంటుందని అన్నారు. నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సోషల్ మీడియాలో పాటు పత్రికల్లో వచ్చే వార్తలకు కూడా మంత్రులు స్పందించాలని, లేకపోతే అందులో వచ్చే వార్తలు నిజమని ప్రజలు భావించే అవకాశముంటుందని, ఆ ఛాన్స్ ఎవరూ తీసుకోవద్దని అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ముందుండాలని కూడా చంద్రబాబు మంత్రులను ఆదేశించారు.

ఏడాది పాలనపై బాగుందనే ఫీలింగ్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. ఈ ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించడం లేదు. ఏడాది మాత్రమే కావడంతో ప్రజలు ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. అదే సమయంలో జగన్ ఐదేళ్ల పాలనతో బేరీజు వేసుకుని చూస్తే ఇటు పరవాలేదని చెప్పలేని పరిస్థితి. అటు బాగా లేదని అనలేని స్థితి ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ప్రతి ఒక్కరి మనసులో అభివృద్ధి జరగాలని ఆశిస్తారు. అదే సమయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఉండాలని భావిస్తారు. అయితే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజల అంచనాలు, ఆలోచనలు అందుకోలేకపోయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. రోడ్లు బాగుండాలని కోరుకుంటారు. పరిశ్రమలు రావాలని అనుకుంటారు. పది మందికి ఉపాధి అవకాశాలు దక్కాలని ఆశిస్తారు. నిరుద్యోగ సమస్య లేకుండా తక్కువ ధరలకు నిత్యావసరాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సహజంగా కోరుకుంటారు. ఈ విషయాల్లో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులే పడతాయి. ఎందుకంటే వచ్చిన వెంటనే రహదారులను మరమ్మతులు చేశారు. పరిశ్రమలు కూడా ఒక్కొక్కటి వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగయితాయన్న భావన ప్రజల్లో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో నిధులు సమకూరడంతో పాటు పరిశ్రమలు కూడా త్వరగానే వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. అయితే మిగిలిన తొమ్మిది నెలల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటే పరవాలేదని పించేలా ఉందని ప్రజలు అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలపై మాతరం పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు పెదవి విరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛను నాలుగు వేల రూపాయలకు పెంచడం ఒకే. అదే సమయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందచేస్తున్నారు. అంతకు మించి రైతులకు, మహిళలకు, విద్యార్థులకు సంబంధించిన పథకాలను గ్రౌండ్ చేయలేకపోవడంతో ఒకింత ఆ వర్గం ప్రజలు మాత్రం పెదవి విరుస్తున్నారు. జగన్ హయాంలో తమ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఉండేవని, కానీ కూటమి సర్కార్ ఏర్పాటయిన ఏడాదిలో అకౌంట్ లోకి పైసా పడకపోవడంపై ఒకింత అసంతృప్తి కనిపిస్తుంది. కానీ చంద్రబాబు మాత్రం గత ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, వరసగా అన్ని పథకాలను అమలు చేస్తామని, ఇచ్చిన హామీలతో క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడం ఒకింత ఊరటనిచ్చే అంశమే. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అందచేయనున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేస్తామని ప్రకటించారు. కానీ ఒకేసారి కాకుండా విడతల వారీగా జమ చేస్తామని చెప్పడం ఒకింత ప్రజల్లో అసహనంకలుగుతుంది. రెండు నుంచి మూడు వేలు వస్తే ఉపయోగం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందిస్తుండటంతో రానున్న కాలంలో ఈ ఒపీనియన్ లో మార్పు వచ్చే అవకాశముందన్న భావనలో టీడీపీ నేతలున్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తాం

**అమరావతి:** కోటి మొక్కలు నాటి.. వాటిని సంరక్షించడమే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవిలో కార్చిచుల నివారణకు, పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. మానవ జీవితంలో ప్రకృతికి ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఒకప్పుడు ఇంటి చిరునామాకు మొక్కలు, చెట్లు ఆనవాళుగా ఉన్నాయని వెల్లడించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవు కానీ, ప్రకృతిని ప్రేమించే వ్యక్తి మనకు సీఎంగా ఉన్నారని ఉద్ఘాటించారు పవన్ కల్యాణ్. పర్యావరణ పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో కృషి చేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అనంతవరంలోని ఏడీసీఎల్ పార్క్‌లో వనమహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, మంత్రులు, హాజరయ్యారు. అనంతవరం పార్క్ సమీపంలో రాగి, వేప మొక్కలను చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నాటారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కోటి మొక్కలు నాటాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రమాణం చేశారు.

## లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు'




తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనం నుంచి అద్భుతమైన స్పందన లభించిందన్నారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించినా, దాన్ని అధిగమించి ప్రజలు సక్సెస్ చేశారనే విషయం కూటమి ప్రభుత్వం గ్రహించాలన్నారు. ఈరోజు(గురువారం) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి.. ఇప్పటికైనా చంద్రబాబు పాలన గురించి ఆలోచించాలని హితవు పలికారు. ' కూటమి ప్రభుత్వం ఏడాది పాలన మోసపూరితంగా ఉందని వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహించాం.వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమానికి జనంనుంచి అద్భుతమైన స్పందన లభించింది.వెన్నుపోటు దినం కార్యక్రమం అడ్డుకునేందుకు పోలీసులతో ప్రయత్నించారు.ఏడాదిగా వైఎ?స్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై వందలాది తప్పుడు కేసులుపెట్టి వేధించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులను జైళ్లకు పంపించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పండగలా నిర్వహించాలని పిలుపునిస్తే పెద్దగా స్పందన రాలేదు.ఇప్పటికైనా కూటమి నేతలు బుద్ధి తెచ్చుకోవాలి. దోచుకునే బ్యాచ్‌కే పండుగ. చంద్రబాబు ఇప్పుడైనా తన పాలన గురించి ఆలోచించాలి .రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండో ఏడాది పూర్తైన సమయంలో వెన్నుపోటు-2 సమయానికి జనం తిరగబడొచ్చు.వెన్నుపోటు దినం కార్యక్రమానికి వెళ్తున్న నన్ను పట్టాభిపురం సీఐ అడ్డుకున్నారు. సీఐకి మంత్రి లోకేష్ సపోర్ట్. బెదిరించి, భయపెట్టాలని చూశారు. అనివార్య పరిస్థితుల్లో ఎదురుతిరగాల్సి వచ్చింది. నేను చేసిన రెండు ఫిర్యాదుల గురించి అడిగితే సీఐ దురుసుగా మాట్లాడారు. లోకేష్ బంధువని సీఐ పొగరు, తలబిరుసుతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. నాపై కేసు నమోదు చేశారు' అని అంబటి స్పష్టం చేశారు.

## జగన్ ప్రభుత్వంలో డిసీసీబీల్లో భారీగా అవినీతి

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. వారందరిపై విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంత్రి అచ్చెన్నాయుడు. గురువారం గుంటూరు జిల్లా సహకార బ్యాంకు పర్సన్ ఇన్‌చార్జిగా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు రైతులకు మేలు చేయాలని సహకార వ్యవస్థ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు సహకార వ్యవస్థలో జరుగుతున్న అక్రమాలపై చర్చించారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలోని ఐదేళ్లు ఎన్నిక లేదు.. ఆడిట్ లేకపోవడంతో పెద్దఎత్తులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. సహకార వ్యవస్థను గాడిలో పెట్టాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. బ్యాంక్ చైర్మన్‌ను నియమిస్తున్నామని.. త్వరలో సంఘాల సభ్యులను కూడా నియమిస్తామని ప్రకటించారు. గత జగన్ ప్రభుత్వంలో సభ్యత్వ నమోదులోనూ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు.

డిసీసీబీల్లో అక్రమాలకు చెక్ పెట్టేలా సంఘాలను కంప్యూటరీకరణ చేశామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఇప్పటికే 98 శాతం కంప్యూటరీకరణ పూర్తి చేశామని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. జూన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లావాదేవీలపై విచారణ చేయాలని ఆదేశించామని చెప్పారు. రైతులకు ఖరీఫ్‌లో రుణాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. కౌలు రైతులకు నూరు శాతం రుణాలు ఇస్తామని మాటిచ్చారు. డీసీసీబీకి ఉన్న చెడ్డ పేరు తొలగిపోయేలా రైతులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నల్లబర్లి పొగాకుపై సీఎం చంద్రబాబు సమీక్షించారని అన్నారు. గత ఏడాది కంటే మూడు రెట్లు అధికంగా దిగుమతి వచ్చిందని చెప్పారు. రైతులు నల్లబర్లి పొగాకుని భవిష్యత్తులో వేయొద్దని కంపెనీలు కోరుతున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## నెక్స్ట్ ఎవరు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఈ కుంభకోణంలో సూత్రధారిగా పరిగణిస్తున్న రాజ్ కసిరెడ్డి, ఆయన అనుచరుడు అరెస్టయ్యారు. అటు తరువాత వైసిపి హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పనిచేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, భారతి సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప బాలాజీ కూడా అరెస్టు కాబడ్డారు. ఇంకోవైపు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సుప్రీంకోర్టుకు వెళ్లి అరెస్టు కాకుండా తాత్కాలికంగా ఉపశమనం పొందారు. అయితే జూన్లో మద్యం కుంభకోణానికి ఎండ్ కార్డు పడుతుందని.. కీలక నేతతో పాటు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ కావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది.అయితే నెల్లూరు జిల్లాలమైనింగ్ అక్రమాలకు సంబంధించి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టయ్యారు. అయితే ఆయన చాలా రోజులపాటు అజ్ఞాతంలో ఉండేవారు. న్యాయస్థానాల్లో ముందస్తు బెయిల్ దక్కకపోవడంతో ఆయన ఇతర రాష్ట్రాల్లో గడిపే వారన్న ప్రచారం ఉంది. ఈ తరుణంలో కేరళలో ఉన్న గోవర్ధన్ రెడ్డిని ఏపీ పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇంకోవైపు మాజీ మంత్రి కొడాలి నాని కి లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. విదేశాలకు పారిపోకుండా అన్ని ఎయిర్పోర్టులకు, పోర్టులకు కేంద్ర హోం శాఖ లుక్ అవుట్ నోటీసులు జారీచేసింది. ఆయన అరెస్టు ఖాయమని ప్రచారం జరుగుతోంది. పల్నాడు జిల్లాలో జంట హత్యలకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డి సోదరుల హస్తం ఉందని పోలీసులు అనుమానిస్తూ కేసు నమోదు చేశారు. వారి అరెస్టు ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. మరోవైపు బియ్యం మాఫియాకు సంబంధించిన కేసులో మాజీమంత్రి పేర్ని నాని చుట్టూ కూడా పుచ్చు బిగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ అరెస్టులు, కేసుల నమోదు విషయంలో కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది.

# వర్షాధారానికి మూలం చెట్లు




చెట్లు పెంచుదాం-
ప్రాణ వాయువును పొందుదాం
సాగునీటి సంఘం అధ్యక్షులు
బచ్చల రవీంద్రరెడ్డి
పర్యావరణాన్ని కాపాడుదాం -ఆరోగ్యకరం
అయినా జీవన శైలిని పొందుదాం
టీడీపీ యువనేత అలిమిలి మల్లికార్జున్ రెడ్డి

స్వర్ణ సాగరం ఓజిలి, జూన్ 05:

ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన హరితాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, సాగునీటి సంఘం అధ్యక్షులు బచ్చల రవీంద్ర రెడ్డి, టీడీపీ యువనేత అలిమిలి మల్లికార్జున్ రెడ్డి లు పాల్గొన్నారు. ఓజిలి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని వెలుగు కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రవీందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి లు హరితాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ పర్యావరణం ప్రపంచ మానవ మనుగడకు అతి ముఖ్యమని, కరువు నెలలో వర్షాలు వచ్చి సస్యామలం అవ్వాలన్న చెట్లు పెంచాలన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు పట్ల బాధ్యతగా ఉండాలని అన్నారు. ఒక్క చెట్టు తొలగిస్తే వంద మొక్కలు నాటాలని సూచించారు. మానవుల జీవన శైలి మెరుగుగా ఉండాలంటే మొదట పర్యావరణం శ్రేష్టంగా ఉండలని, అల ఉండాలంటే చెట్ల పెంపకమే ప్రధాన ఆయుధం అని అన్నారు. ముందు ముందు ఓజిలి మండలంను మరింతగా అభివృద్ధి చేస్తాం అని హామీ ఇచ్చారు. తర్వాత శ్రీశక్తి భవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సమావేశ కార్యక్రమాన్ని ఎంపీడీవో విజయలక్ష్మి నిర్వహించారు. టిడిపి నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిన్నయ్య, ఏపీఎం పద్మమ్మ, సిహెచ్ ఓ సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శి కస్తూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాయిధునికి ప్రత్యేక పూజలు

ఉభయకర్తలుగా మందిర నిర్మాణ కర్తలు
ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు
200 మంది భక్తులకు అన్నదానం

స్వర్ణ సాగరం ఓజిలి జూన్ 05:



మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకడా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు ఇచ్చి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. గ్రామానికి చెందిన ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించి 200 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

## "పర్యావరణంతోనే" 'ప్రకృతి' పరిరక్షణ




కోడూరు పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ హేనా

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 5

పర్యావరణంతో ప్రకృతి పరిరక్షణ సాధ్యమవుతుందని కోడూరు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ జి హేనా పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని వనం మనం కార్యక్రమంలో భాగంగా వైద్యశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడ సాగాలంటే ప్రకృతికి ఆధారమైన చెట్లు అవసరమన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం మనం కార్యక్రమం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ వనం మనం కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు పంచాయితీ కార్యదర్శి పెంచలయ్య వైద్యశాల సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

## "పచ్చదనంతో కళకళలాడిన నరుకూరు గ్రామపంచాయతీ"

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం
ప్రతిజ్ఞ చేయించిన పంచాయతీ కార్యదర్శి 'ప్రవల్లిక'

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 5




ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు గురువారం మండలంలోని నరుకూరు గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పలుచోట్ల మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రవల్లిక తన సందేశంలోప్రకృతి ని పరిరక్షించే క్రమంలో మానవాళికి ఎంతో అవసరమైన ఆక్సిజన్ సమకూర్చే క్రమంలో చెట్లు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తున్నట్లు తెలిపారుగ్రామాలు సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్న కార్యక్రమాన్ని ఆమె అభినందించారు.ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు చేత ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసులు ఎంపీటీసీ కే రఘుబాబు మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య అరికాటి వెంకటేశ్వర్లు సూరిబాబు సమంత రెడ్డి ఆకుల జయకుమార్ స్థానికులు పాల్గొన్నారు

## ఉత్తమనెల్లూరు పాఠశాలలో ఆఫీస్ గది దగ్ధం



కోట స్వర్ణసాగరం జూన్ 5

కోట మండలం,ఉత్తమ నెల్లూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న ఆఫీస్ గది దగ్ధమైనట్లు ఉపాధ్యాయులు మండల విద్యాశాఖధికారి ద్వారా పోలీసులకు పిర్యాదు చేశారు.వేసవి సెలవుల్లో పాఠశాలకు ఉపాధ్యాయులు తాళాలు వేసుకునివెళ్లారు.అయితే బుధవారం పాఠశాలలో నిర్వహించనున్న సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఆఫీస్ గదిని తెరిచి చూడగా గది మొత్తం దగ్ధమై కనిపించింది.అందులోని ఐ.ఎఫ్.పి ప్యానెల్ తోపాటు సంబంధిత వస్తువులు కూడా పూర్తిగా కాలిబుడిదైకనిపించాయి.వెంటనే మండల విద్యాశాఖాధికారికి సమాచారం అందించడంతో ఉన్నతాధికారులు సూచనల మేరకు పోలీసులకు పిర్యాదు చేశారు. సంఘటన పై విచారణ జరిపించాలని ఉపాధ్యాయులు పోలీసులను కోరారు.

## మధ్యాహ్న భోజనం తయారీ సహాయకులకు శిక్షణ

కోట స్వర్ణసాగరం జూన్ 5





కోట మండలం కోటలోని ఏ.వి.కే.ఆర్ బాలర ఉన్నత పాఠశాలలో గురువారం కోట ఎం.ఈ.ఓ దారా మస్తానయ్య ఆధ్వర్యంలో, విజయవాడ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజనం తయారీ సహాయకులకు మండల స్థాయి ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ దార మస్తానయ్య విద్యార్థిని,విద్యార్థులకు భోజనం తయారు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,శుభ్రతను గురించి వివరించారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టే మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన వంటలు వండి వడ్డించాలని సూచించారు.త్వరలో పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున ముందస్తుగా మధ్యాహ్నం భోజనం తయారీ సహాయకులకు శిక్షణ ఇవ్వటం జరిగిందని వారు తెలిపారు. తదుపరి రుచికరమైన భోజనాన్ని తయారు చేసుకొచ్చిన సహాయకులకు బహుమతులు అందించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ చారిటబుల్ ట్రస్ట్ నుండి స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ కే.సుబ్రహ్మణ్యం,బ్లాక్ కోర్డినేటర్ పి.వరలక్ష్మి, సహాయకులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## మా గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయండి



కొయ్యలగూడెం స్వర్ణ సాగరం

కొయ్యలగూడెం మండలం కిచ్చప్పగూడెంలో,రేషన్ షాపు ఏర్పాటు చేయాలని,స్థానిక గిరిజనులు, జనసేన నాయకులతో కలసి,ఎమ్మార్వో ఆఫీస్ లో,డిప్యూటీ తహసీల్దార్, వై. వి.లక్ష్మీకి వినతిపత్రం సమర్పించారు,కొయ్యలగూడెం పట్టణ జనసేన అధ్యక్షులు,శ్రీ మాదేపల్లి, శ్రీనివాస్, మాట్లాడుతూ దశాబ్దాల కలగా కిచ్చప్పగూడెం గిరిజనులు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న, దిప్పకాయలపాడు గ్రామం వెళ్లి అక్కడ ఉన్న రేషన్ షాప్ నుండి బియ్యం సరుకులు తెచ్చుకుంటున్నారని,వృద్ధులు వికలాంగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రభుత్వం వారు వెంటనే తగిన చర్యలు తీసుకొని వెంటనే కిచ్చప్పగూడెం గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరారు,

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ దిప్పకాయలపాడు గ్రామ ప్రెసిడెంట్, పట్టపు రత్నకుమార్, జనసేన పార్టీ నాయకులు,తోట రామదండు, కరుకు,వెంకటేశ్వరరావు, సోషల్ వర్కర్ ముప్పిడి చినబాబు, అచ్చుతాపురం సర్పంచ్ మాధవ్,పాల్గొన్నారు.

## "గిరిజన బాల బాలికలకు నగదు బహుమతులు"



యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆదర్శం

నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 5

పద్మభూషణ్ వెన్నెల గంటి రాఘవయ్య పంతులు 128వ జయంతిని పురస్కరించుకొని యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు జయభారత్ హాస్పిటల్ లో జిల్లాలో గురుకుల పాఠశాలలలో చదివి ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన 12 మంది గిరిజన బాలబాలికలకు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ చేతుల మీదుగా నగదు బహుమతులు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులతోపాటు తలపల రమేష్ గందల్ల శ్రీరాములు ఈగరామయ్య యాట గిరి సుధాకర్ రావు మోహన్ రావు వెర్రి చెంచయ్య బాపట్ల వెంకటపతి పాలకుర్తి శ్రీనివాసులు గిరిజన బాలబాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## చిత్రలేఖనంపై విద్యార్థులకు పోటీలు



బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం జూన్ 5

స్థానిక శ్రీ గోపాలకృష్ణయ్య పాఠశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ పై అవగాహన చిత్రలేఖన పోటీ మొదలైన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఔత్సాహిక ఖగోళ శాస్త్రవేత్త వారణాసి దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పర్యావరణ పరిరక్షణ కోసం మనం చేయవలసిన కార్యక్రమాల గురించి చక్కగా వివరించి తెలియజేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ పై అవగాహన చేస్తూ చిత్రాలు గీసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ ప్రిన్సిపాల్ సురేఖ మేడం,. సోమయ్య,. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం





### ఆర్డీవో కేశవర్ధన రెడ్డి.

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 05**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కనిగిరి పట్టణంలో మొక్కలు నాటడం జరిగింది.మొక్కలు ప్రకృతిని మనం కాపాడితే అదే మనల్ని కాపాడుతుందని ఆయన అన్నారు.కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేలు జోసఫ్ మాట్లాడుతూ ఈ ఏడాది పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశమైన ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణకు కట్టుబడి ఉందమన్నారు.పర్యావరణ పరిరక్షణ కాలుష్యం నియంత్రణతోటే సాధ్యమని అన్నారు.సహజ వనరుల సంపదను భావి తరాలకు అందించాలని కోరారు. రోజువారి జీవనశైలిలో ప్లాస్టిక్ ను తగ్గించుకోవాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మహిళలకు మొక్కలు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్స్ దేవరాజు పులి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మెప్మా సి ఎం ఎం రఘు, మెప్మా సిబ్బంది,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధిలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




### న్యాయ సేవాధికార సంస్థ


**కనిగిరి స్వర్ణ సాగరం జూన్05**

ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా గురువారం కనిగిరి పట్టణంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి.రూపశ్రీ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్లాస్టిక్?ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదామని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్?ను నిషేధించాలని అన్నారు.ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను వివరించారు.భావితరాల కు బంగారు భవిష్యత్తును అందించాలంటే ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమి వేసినప్పుడే బంగారు భవిష్యత్తు అందించగలమని బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్,న్యాయవాది పాశం పిచ్చయ్య అన్నారు.పర్యావరణ సంరక్షణ చట్టం పై అవగాహన కలిగించారు.కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు జి.ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యామ్యూల్ గెర్షోమ్,కోఆర్డినేటర్ నవ కుమార్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు రాజేష్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించు కోవాలి

### ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 5**



మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పామూరు మండలం లక్ష్మీ నరసాపురం గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటలని సీఎం చంద్రబాబు పిలుపు నిచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు సచివాలయ ఉద్యోగులు స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ కోసమే చెట్లునాటే కార్యక్రమం...







### గతంలో క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం

### టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు

**స్వర్ణ సాగరం ఓజిలి,జూన్ 05:**

పర్యావరణ పరిరక్షణ కోసమే చెట్లు నాటే కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో వెలుగు కార్యాలయం వద్ద ఖాళీ ప్రదేశంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయ్ కుమార్ నాయుడు చేతుల మీదుగా వేప, నేరేడు, కానుగ చెట్లను నాటి మట్టి వేసి నీరు పోశారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ నా చేతుల మీదుగా మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఆనందంగా ఉందంటూ వాపోయారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్ల ఆవరణంలో, ఇంటి వెనకాల భాగం ఖాళీ స్థలాల్లో నేరేడు చెట్లు , ఉసిరికాయ చెట్లు, జామ చెట్లు, సీతాఫలం చెట్లు, వివిధ రకాల చెట్ల మొక్కలను ప్రతి ఒక్కరు నాటి వాటిని పెంచాలంటూ ఆయన కోరారు. అలాగే చెట్లను నాటడమే కాకుండా వాటి పర్యవేక్షణ పై కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. చెట్ల పెంపకం ద్వారా పూర్తిస్థాయి లో పచ్చదనంతో పాటు సమృద్ధిగా ఆక్సిజన్ అందుతు ందని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తుంన్నదంటూ తెలియ జేశారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే చంద్రబాబు నాయుడు క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాడని తెలిపారు. పర్యావరణ కాలుష్యం నివారించి వర్షాలు సమృద్ధిగా కురవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలని తెలియజేశారు. అనంతరం వెలుగు కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంను ఎంపీడీవో విజయలక్ష్మి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు ను ఎంపీడీవో శాలువాలతో ఘనంగా సన్మానించింది.ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నయ్య, ఏపీఎం పద్మమ్మ, సిహెచ్ఓ సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శి కస్తూరయ్య ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని తగ్గించేందుకు విరివిగా మొక్కలు నాటాలి





### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్05**

పట్టణాలలో పచ్చదనం మరియు ఆహ్లాదకర వాతావరణం కొరకు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని అమృత్ 2.0 క్రింద పట్టణంలోని స్థానిక దోరువు వద్ద మొక్కలు నాటారు. ప్రతి ఒక్క మహిళా మొక్కల సంరక్షణకు భాధ్యత తీసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డానిఎల్ జోసెఫ్, శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, పబ్లిక్ హెల్త్ డి ఇ శ్రీ రామ్మూర్తి, మెప్మా సి ఎం ఎం రఘు,కౌన్సిలర్స్, మెప్మా సిబ్బంది,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,మున్సిపల్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

**కోట స్వర్ణసాగరం జూన్ 5**







ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాలని బాధ్యత అందరిపై ఉందని గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ పేర్కొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం గూడూరు నియోజకవర్గ పరిధిలోని కోట మండలం,చిట్టేడు గ్రామంలో ఉన్న ఎన్ఐఓటి ప్రాంగణంలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఎన్.ఐ.ఓ.టి అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం కోటలో ఉన్న ఏ.వి.కే.ఆర్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నాయుడుపేట రేంజ్ అటవీ శాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు.వన సంరక్షణ సమితి సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు.మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుతామని కార్యక్రమంలో పాల్గొన్న అధికార, తదితర సభ్యులు చేత ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం భూగోళమంతా కాలుష్యంతో నిండి ఉందని,చెట్లను పెంచడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు.అందరూ చెట్లను నాటడమే కాకుండా వాటిని రక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తమ పరిధిలో ఉన్న మొక్కలను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమరెడ్డి,షేక్ జలీల్ అహ్మద్,నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,పలగాటి భాస్కర్ రెడ్డి,చిల్లకూరు దశరథరామిరెడ్డి,తూపిలి రాధాకృష్ణారెడ్డి,కోట వాకాడు చిట్టమూరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాలకు ఎగబడ్డ ప్రజలు



### ఉదయం 5 గంటల నుండి క్యూ లైన్లు

**శాంతిపురం స్వర్ణ సాగరం న్యూస్**

శాంతిపురం మండలంలోని రాళ్ళబుదుగురు మీ సేవ కేంద్రం దగ్గర ప్రజలు ఉదయం 5 గంటల నుండి క్యూ లైన్ లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది ఆధార్ అప్డేట్ లో మార్పులు చేర్పులు చేయించుకోవడానికి కొత్తగా ఆధార్ కార్డుచేయించుకోవడానికి కానీగత వైసిపి ప్రభుత్వం గ్రామసచివాలయాల ద్వారా ప్రజలకు ఆధార్ అప్డేట్స్ సౌకర్యం కల్పించింది ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సచివాలయాల ద్వారా ఆధార్ అప్డేట్ పూర్తిగా నిలిపివేసిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఊరిలోని సచివాలయం వదిలి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రాళ్ల బూదుగురుమీసేవ కేంద్రం దగ్గరకు ఉదయం ఐదు గంటలకే తల్లితండ్రులతోపాటు పిల్లలను వెంటపెట్టుకొనివెళ్లి భోజనం లేకుండా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినా రోజుకు 40 మందిపైన వచ్చిన వారిని రేపు రమ్మని పంపిస్తున్నారని ప్రజలు తిరిగి తిరిగి విసిగిపోతున్నారు ఇకనైనా ప్రభుత్వం దయచేసి ప్రజల కష్టాలను తెలుసుకొని ప్రజల సౌకర్యం కొరకు ప్రతి సచివాలయంలోనూ ఆధార్ అప్డేట్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# శ్రీసిటీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం





## - 6వ విడత మియావాకి మొక్కల పెంపకానికి శ్రీకారం

## - మొండెలెజ్, బెర్జిన్ పైప్స్ పరిశ్రమల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు

శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూన్ 05, 2025:

పర్యావరణ హిత ప్రమాణాలతో సుస్థిర అభివృద్ధి దిశగా పయనిస్తున్న శ్రీసిటీలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తిరుపతి జోనల్ కార్యాలయం సీనియర్ పర్యావరణ ఇంజనీర్ ఎస్ఎస్ మురళి ముఖ్యఅతిధిగా విచ్చేసి, స్థానిక ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో తలపెట్టిన 'మియావాకి' మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు తగు కార్యాచరణ రూపొందించేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ చేపట్టిన హరితహిత చర్యలను అభినందిస్తూ, శ్రీసిటీ పరిశ్రమలు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దీనికి సహకరించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ, సాంకేతిక విభాగం రూపొందించిన పర్యావరణ సందేశాన్ని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో.. పర్యావరణ వ్యవస్థ ఆవశ్యకతను ప్రస్తావించారు. 'రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్' (3 ఆర్) విధానం పర్యావరణ పరిరక్షణకు ఎంతో అనువైనదన్న ఆయన, శ్రీసిటీలో సుస్థిరత, కాలుష్య నివారణ, వ్యర్థ పదార్థాల నిర్వహణకు పై విధానాన్నే అమలు చేస్తున్నట్లు తెలిపారు. అడవులు తరహా పచ్చదనాన్ని పెంపొందించే 'మియావాకి' ప్లాంటేషన్ కు పెద్దపీట వేస్తున్నామన్నారు. వివిధ హరిత కార్యక్రమాలపై దృష్టి సారించడంతో పాటు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'గ్రీన్ %డ% క్లీన్' ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీసిటీని పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో పరిశ్రమ వర్గాలు, పరిసర ప్రాంతాల ప్రజలు చురుగ్గా భాగస్వామ్యులు కావాలని కోరారు. శ్రీసిటీ ఉద్యానవన విభాగ అధికారి మధుసూదనరెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీలో ఇప్పటివరకు 10 లక్షలకు పైగా మొక్కల పెంపకం చేపట్టామన్నారు. నిరంతర ప్రక్రియగా మొక్కల నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పలు ప్రయోజనాలు కలిగిన 'మియావాకి' ప్లాంటేషన్ కు పెద్దపీట వేస్తూ, ఇందులో 40 రకాల స్థానిక జాతులకు చెందిన లక్ష మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. శ్రీసిటీలోని వివిధ ప్రాంతాలలో ఇప్పటివరకు 5 విడతల్లో 92 వేల మొక్కలు నాటామన్న ఆయన, నేడు 6వ విడతగా 8 వేల మొక్కలు నాటడం ద్వారా మిలియన్ మైలు రాయిని చేరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసిబి పర్యావరణ ఇంజనీర్ సుధీర్, శ్రీసిటీ పర్యావరణ ఇంజనీర్ డాక్టర్ వెంకట్, సత్యవేడు అటవీశాఖ సిబ్బంది, శ్రీసిటీ మరియు నోవా ఎయిర్, బాంబే కోటింగ్, సుంద్రం ఫాస్టనెర్స్, పానాసోనిక్ (తడ) తదితర పరిశ్రమల ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే శ్రీసిటీలోని పలు పరిశ్రమల ఆవరణలో ఆయా కంపెనీల సిబ్బంది మొక్కలు నాటి పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

**సోలార్ ప్లాంట్ల ఏర్పాటు...**శ్రీసిటీ పర్యావరణ హిత చర్యలకు మరింత ఊతమిస్తూ శ్రీసిటీలోని మొండెలెజ్, బెర్జిన్ పైప్స్ పరిశ్రమలు తమ ఉత్పత్తి కేంద్రాల్లో గురువారం నూతనంగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేశాయి. మొండెలెజ్ స్థాపించిన 6.2 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ప్రస్తుతం శ్రీసిటీలో పరిశ్రమలకు సంబంధించి అతి పెద్దది కాగా, బెర్జిన్ పైప్స్ సంస్థ రెండవ దశ విస్తరణలో భాగంగా 350 కిలోవాట్ల ప్లాంట్ ను ఏర్పాటు చేసింది. పై రెండు కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో కలసి, మొండెలెజ్ లో ఆ సంస్థ సప్లై చైన్ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ వేనేపల్లి, బెర్జిన్ సోలార్ యూనిట్‌ను హిల్ %డ% స్మిత్ హోల్డింగ్స్ సీఈఓ రట్జర్ ఆల్బర్ట్ లాంఛనంగా ప్రారంభించారు. శ్రీసిటీలో పలు పరిశ్రమలు సౌరశక్తికి ప్రాధాన్యత ఇస్తుండగా, ప్రస్తుతం 31 పరిశ్రమలు రూఫ్‌టాప్ మరియు గ్రౌండ్-మౌంటెడ్ సిస్టమ్‌ల ద్వారా సౌరశక్తిని ఉపయోగించుకుంటున్నాయి. మొత్తం 46 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సౌరశక్తి ఉత్పత్తి చేస్తోంది. ఇది రాష్ట్ర గ్రిడ్ నుండి వినియోగించే మొత్తం విద్యుత్తులో 25% కవర్ చేస్తుంది.





# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఉగ్ర,ఇంటూరి



కనిగిరి స్వర్ణసాగరం జూన్ 5

కనిగిరి మండలం చల్లగిరిగల గ్రామంలో పరిమి వారి వివాహ వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు,ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# మొక్కలు నాటండి - పర్యావరణాన్ని కాపాడండి.



నాయుడుపేట, స్వర్ణ సాగరం జూన్ 5

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ భాధ్యత కలిగి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూళ్లూరుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జి,మాజీ ఎంపీ శ్రీ నెలవల సుబ్రమణ్యం గారు ప్రజలకు,యువతకు,విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన నాయుడుపేట ఏ ఎల్ సి ఎం ఆట స్థలము నందు మొక్కలు నాటి నీరు పోశారు.పట్టణంలో నాటిన ప్రతి మొక్కకి నీరు పోసి పెంచవలసిన బాధ్యతను మెప్మా ,మున్సిపల్ సిబ్బందికి అప్పగించారు.మొక్కలు పెరిగి పెద్ద వృక్షాలుగా వృద్ధి చెంది మానవ వనరుగా ఆక్సిజన్ ను అందించి మనిషి ప్రాణమును నిలబెడతాయని హితవు పలికారు.నేటి ప్రపంచములో వాయు కాలుష్యం పెరిగిపోతున్న నేపథ్యంలో మొక్కలు పెంపకం మరియు వాటి పరిరక్షణ ఎంతో అవసరమని ప్రజలకు,అధికారులకు తెలియజేసారు. నేటి దినం జరిగిన ఈ పర్యావరణ కార్యక్రమములో నెలవల తోపాటు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్ల,పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ రఫీ,తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడూరు 2 చౌక డిపో తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



## 0928014 డీలర్ పై 6 ఏ కేసు నమోదు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 5

మండలంలోని కోడూరు2 చౌక దుకాణం డిపోను గురువారం విజిలెన్స్ సిఐ ఏ శ్రీహరి రావు మరియు ఏవో బి వెంకటరెడ్డి స్థానిక రెవిన్యూ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ జరిపారు. రికార్డుల్లో తేడాలు ఉండడంతో రేషన్ షాప్ 0928014డీలర్ పై 6 ఏ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఈ రేషన్ డీలర్ ను తొలగిస్తారన్న వాదన తెరపైకి వచ్చింది ఈ డీలర్ మొదటినుంచి వైకాపాకు ముఖ్యంగా కొత్తకోడూరుకు చెందిన వైకాపా నేతలకు అనుకూలంగా ఉండడం తో టిడిపి నేతలు ఈ రేషన్ షాప్ పై దృష్టి పెట్టారు. అందులో భాగంగానే విజిలెన్స్ తనిఖీలు జరిగినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు

# ఆలయ ఉచిత సేవకులు అండగా నిలబడండి

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి న్యాయం కోసం పోరాడుతున్న తమకు అండగా నిలబడాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ఉచిత సేవకులు గురువారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్యకు విన్నవించారు. 2014 నుంచి ఉచిత సేవకులుగా పనిచేస్తున్న 12 మందికి వేతనాలు ఇవ్వకుండా ఆలయ అధికారులు అన్యాయం చేస్తున్నారంటూ వారు వాపోయారు. గత ట్రస్ట్ బోర్డు ఉచిత సేవకులకు వేతనాలు ఇవ్వాలని దేవదాయ శాఖకు విన్నవించడంతో, అందుకు ఆమోదం తెలుపుతూ కమిషనర్ జీవో జారీ చేశారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమను పక్కనపెట్టి, కొత్తవారిని విధుల్లోకి తీసుకున్నారంటూ వాపోయారు. పుల్లయ్య స్పందిస్తూ కార్మికులు, పీడితుల పక్షాన సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటూ పోరాడుతుందని హామీ ఇచ్చారు.

# ప్రైవేటు పాఠశాలల అక్రమాలను అరికట్టాలి

## ఆర్టిఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ.

## చిత్తూరు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఆర్ టి ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవి కుమార్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర.

చిత్తూరు,స్వర్ణసాగరం,జూన్ 5



విద్యాచట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలనీ డిమాండ్.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమఅడ్మిషన్లు ఆపడానికి డిమాండ్ చేస్తున్నాం.ఫీజుల దోపిడీని అరికట్టాలి.అనుమతులు లేకుండా నడుపుతున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి.పాఠశాల పేరుతో నోటుపుస్తకాలు ముద్రించి, ఒక తరగతికి 10నుంచి 15వేల రూపాయల వసూలుచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు మీద చర్యలుతీసుకోవాలి.విద్యాసంవత్సరం ప్రారంభం కాకమునుపే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నాయని చిత్తూరు జిల్లా సుమిత్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. విద్యాహక్కు చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎలా పడితే అలా అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్ టి ఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవికుమార్ డిమాండ్ చేస్తున్నామని తెలియజేస్తున్నామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నప్పటికి వాటిపైన చర్యలు విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వారు తెలియజేశారు. జిల్లాలో కొన్ని కార్పొరేట్ మరియు ఇంటర్నేషనల్ విద్యాసంస్థలు విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి లక్షల రూపాయల ఫీజులు వసూలుచేస్తూ అడ్మిషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో ఒకటి రెండు బ్రాంచ్ లకు పర్మిషన్లు తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచ్ లు నడుపుతున్నారని తెలియజేశారు. పాఠశాలపేరుతో ముద్రించిన పుస్తకాలను 10 వేల నుంచి 15 వేల రూపాయల వరకు విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్ముతున్నారని వారు మండిపడ్డారు.నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికి వాటిని కార్పొరేట్ విద్యాసంస్థలు తుంగలో తొక్కుతున్నాయని మండిపడ్డారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వసూలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా సి బ్యాచ్, ఐకాన్, ఐపీఎల్, సెమీ రెసిడెన్షియల్, ఒలంపియాడు, టెక్నో ఇలా రకరకాల పేర్లు ఏర్పాటుచేసుకొని ఒక్కో గ్రూప్ కి ఒక్కొక్క విధమైన ఫీజుచొప్పున విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలరూపాయలు దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంత బాహాటంగా దోపిడీ జరుగుతున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. తక్షణమే జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలకు ఒక అధికారిని నియమించి విద్యాసంస్థలన్ని సందర్శించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపైన, అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన పాఠశాల పేరుతో పుస్తకాలు ముద్రించి వేలరూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపైన, అనుమతులు లేకుండా ఇంటర్నేషనల్ బ్రాంచ్ ఏర్పాటుచేసుకొని నడుపుతున్న అలాగే హాస్టల్ పర్మిషన్ లేకున్నా హాస్టల్ల నిర్వహణ చేపడుతున్న వారిపై పాఠశాల బస్సులు అతివేగంగా నడుపుతున్న వాహన చోదకుల మీద కూడా నిఘా ఉంచాలని విద్యాసంస్థలపైన తక్షణమే చర్యలుతీసుకొని విద్యార్థుల తల్లితండ్రులను ఫీజుల దోపిడీనుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్.టి.ఐఅధ్యక్షులు జన్నావుల సురేంద్ర ఈ సి మెంబర్ కమలాకర్ మరియు ఆర్టిఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాట ఉన్నంత వరకు బాలూకి మరణం లేదు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి నందు జరిగిన సాయంత్రం కార్యక్రమంలో పద్మవిభూషణ్ శ్రీ పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం గారిని స్మరించుకున్నారు. పాట ఉన్నంత వరకు ప్రజల హృదయాల్లో బాలసుబ్రమణ్యం చిరంజీవిగా నిలిచిపోతారని వక్తలు కొనియాడారు. సమైక్యవాదిగా, ప్రజాకవిగా ఆయన ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచిపోతారని కీర్తించారు. ఎస్.పి. బాలసుబ్రమణ్యం జయంతిని పురస్కరించుకుని స్థానిక జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం రాత్రి ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో "బాలూ జ్ఞాపకాల్లో ఓ సాయంత్రం" పేరిట గాన పోటీలు నిర్వహించారు. చిత్తూరు, నెల్లూరు ఉమ్మడి జిల్లాల నుండి 55 మందికి పైగా గాయకులు ఈ పోటీలలో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఈ పోటీలు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. వర్ధమాన గాయకులు బాలసుబ్రమణ్యం గారిని స్మరిస్తూ సోలో, డ్యూయెట్ పాటలతో ప్రేక్షకులను అలరించారు. టీ. నందిని (శ్రీకాళహస్తి) ప్రథమ బహుమతిని, ఎం. శివకుమార్ (చంద్రగిరి) ద్వితీయ బహుమతిని, పి. విజయకుమార్ (నెల్లూరు) తృతీయ బహుమతిని, రూపేష్ (శ్రీకాళహస్తి) కన్సోలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. ఏ. జగన్మోహన్ రావు, డాక్టర్ ఆమూరి సుబ్రమణ్యం, ఎం. కవిత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రభు ల్యాబ్ ప్రొప్రైటర్ మురళి నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రజా నాట్యమండలి శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి గెడి వేణు, కె. సెల్వరాజు, కె. హరికృష్ణ, కె. గురునాథం, వై. కుమార్, జి. సుబ్రమణ్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలసుబ్రమణ్యం గారి పాటలు ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో మారుమ్రోగుతూనే ఉంటాయి. ఆయన గాత్ర మాధుర్యం, సంగీత ప్రతిభ అజరామరమైనవి. ఆయన అందించిన అనేక పాటలు తెలుగు సినిమా చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడ్డాయి. బాలసుబ్రమణ్యం గారి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మనతోనే ఉంటాయి. ఆయన సంగీత సేవలను గుర్తుచేసుకుంటూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటిద్దాం. బాలూ పాటల ద్వారా ఆయన ఎల్లప్పుడూ మన మధ్యనే ఉంటారు. ఆయన గాన మాధుర్యం తరతరాలకు ప్రేరణగా నిలుస్తుంది. బాలసుబ్రమణ్యం గారి అభిమానులు ఆయన పాటలను వినడం ద్వారా ఆయనను స్మరించుకుంటూనే ఉంటారు. ఆయన సంగీత సేవ చిరస్మరణీయం.

# "కొత్తూరులో మొక్కలు నాటిన బిజెపి నేత కైలాసం "



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూన్ 5

మండలంలోని కొత్తూరు ఎన్.టి.ఆర్ హౌసింగ్ కాలనీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం మొక్కలు నాటారు, ఇందుకూరుపేట బిజెపి మండలాధ్యక్షులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని తన వంతు మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసులు అత్తిపాటి శరత్ నెల్లూరు వెంకట శేషయ్య తువ్వర రాంబాబు మేనాటి చంద్ర శివ దొంతాలమహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటిన నేతలు



వెంకటాచలం స్వర్ణసాగరం జూన్ 5

ప్రపంచ పర్యావరణదినోత్సవం సందర్భంగా గురువారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, కలిసి సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచల మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది.చప్రతి ఒక్క కుటుంబం తన కుటుంబ సభ్యులతో పాటు రెండు మొక్కలను నాటండి పర్యావరణాన్ని కాపాడండి పర్యావరణాన్ని కాపాడడంలో ప్రజలందరూ కూడా భాగస్వాములై పెరిగిపోతున్న కాలుష్య కోరలనుంచి మనల్ని మనం కాపాడుకున్న వాళ్ళం అవుతాం.చడిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఈరోజు పండుగ వాతావరణం నిర్వహించే విధంగా ఒక ఉద్యమంలా ఈ యొక్క మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాల వైద్యశాలలలో గ్రామపంచాయతీలలోని పంచాయతీ స్థలాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలోని గోపాలవనం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు ఆధ్వర్యంలోముఖ్య అతిథి: టిడిపి యువ నాయకుడు ఎస్ సి వి దిలీప్ (మాజీ ఎమ్మెల్యే తనయుడు)

కార్యక్రమ వివరాలు:మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు గారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని గోపాలవనంలో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తనయుడు మరియు టిడిపి యువ నాయకుడు ఎస్ సి వి దిలీప్ ముఖ్య అతిథిగా పాల్గొని పలుచోట్ల మొక్కలు నాటారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు:ఎస్ వి కిరణ్గోగినేని భాస్కర్ నాయుడుజానకిరామ నాయుడుగోపి నాయుడుసుబ్రహ్మణ్యం సుదర్శన్ నాయుడుఢిల్లీ ప్రతాప్కయ్యూరి శివమధుగాలి సుబ్రహ్మణ్యంపసల బాబు తదితరులు.

# నేటివిద్యార్థులే రేపటి పౌరులు



వి.కోట స్వర్ణ సాగరం జూన్ 05:-

చిత్తూరు జిల్లా వి కోట మండలం నందు గత ముప్పై రోజులుగా జరిగిన సమ్మర్ గ్రంథాలయ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన తరగతుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రం,బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.కోట సబ్ ఇన్స్పెక్టర్ జావీద్ భాష ప్రసంగిస్తూ పిల్లలు చిన్న నాటి నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నతనంలో మనం వేసే ప్రతి అడుగుమన జీవితాలకు మంచి మార్గం అన్నారు.శ్రీ కళా భారతి అధ్యక్షులు డా.వి.రఘుపతి మాట్లాడుతూ ప్రతి రోజు గ్రంథాలయం వచ్చి జ్ఞానం పెంచుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వహబ్,విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు

# పూతలపట్టు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు







పూతలపట్టు స్వర్ణ సాగరం జూన్ 5

పూతలపట్టు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు ఈరోజు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. పూతలపట్టు మండల ఎంఈఓ శ్రీ వాసుదేవన్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా సరస్వతి దేవి కి చిత్రపటానికి పూలమాలలు వేసి కర్పూర నీరాజనాలు సమర్పించారు.వారు మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీన నుంచి జూన్ 6 తేదీ వరకు ముగించేటువంటి కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముగింపు వేడుకలు, బహుమతి ప్రధానోత్సవం, జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమంలో, దాదాపు 18 అంశాల పైన నేర్పించడం చాలా అద్భుతం . పిల్లల్ని పలు అంశాలలో పలు ప్రశ్నలు వేశారు, చెస్ నేర్పించడంలో, యోగ నేర్పించడంలో, హ్యాండ్ రైటింగ్ చదవడం రాయడం, డ్రాయింగ్ నేర్పించడం, వ్యాసరచనలు ఎలా రాయాలి నేర్పించడం, జీకే బిట్స్ కరెంట్ అఫైర్స్ అదేవిధంగా స్పోకెన్ ఇంగ్లీష్ అదే విధంగా సంగీతం పాటలు డాన్స్ కోలాటం, ఇంగ్లీష్ గ్రామర్ మాథ్స్ ఆర్ట్ క్రాఫ్ట్, ఇలా ఇతర ఇతర అంశాల పైన వేసిన ప్రశ్నలకు విద్యార్థులు చాలా చక్కగా సమాధానం చెప్పినందున చాలా ఆనందపడ్డారు.అదేవిధంగా శ్రీ ఏపిటిఎఫ్ అధ్యక్షులు శ్రీ చెంగల్ రాయుడు మందడి గారు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి 1000 రూపాయలు బహుమతిగా ఇచ్చారు డ్రాయింగ్ పోటీలు ప్రైజ్ 750 రూపాయలు ఇచ్చారు, పాటలు డాన్సులు అన్ని రంగాల్లో బాగా రాణించిన థర్డ్ ప్రైజ్ 500 రూపాయలు ఇచ్చారు. జడ్పీ హైస్కూల్ స్టాఫ్ సెక్రటరీ శ్రీకృష్ణమూర్తి సార్ గారు మాట్లాడుతూ రిసోర్స్ పర్సన్ గా నేను వచ్చానని పద్యాలు ఇవన్నీ నేర్పడం జరిగిందని పిల్లలు చాలా ఉపయోగపడిందని ఈ గ్రంథాలయ సమ్మర్ క్యాంపు చాలా ఉపయోగకరంగా ఉందని కొనియాడారు. అదేవిధంగా కొత్తకోట హై స్కూల్ టీచర్ హేమంత్ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం వచ్చిందని ఈ సమ్మర్ క్యాంపు గ్రంథాలయాల్లో జరుగుతున్నటువంటిది చాలా అందరికీ ఉపయోగపడిందని కొనియాడారు. గ్రంథాల అధికారి తాళ్ల రవీంద్రబాబు మాట్లాడుతూ 18 అంశాల పైన నేర్పించడం విద్యార్థులకు అందరికి కూడా అవగాహన జరపడం కథలు ఇలా అన్ని అంశాల పైన నేర్పించడం విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా అయిందని గ్రంథాలయాలు మెంబర్షిప్ చేయాలని అందరికీ కూడా పిలుపునిచ్చారు. రామాయణం కథ చెప్పడంతో పాలు ప్రశ్నలు ఏది అడిగినా చెప్పగలిగే స్థాయికి వాళ్ళు వచ్చారని విద్యార్థులను అభినందించారు గెలుపొందినటువంటి వారందరికీ కూడా 30 మంది విద్యార్థులకు, మెమెంటోస్, మెడల్స్ ప్రైజ్ మనీ సర్టిఫికెట్స్ కూడా ఇవ్వడం జరిగింది.

# జూన్ 6 నుండి ఏపీ మెగా డీఎస్సీ - 2025 పరీక్షల నిర్వహణ కు పకడ్బందీగా ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్

## చిత్తూరు జిల్లాలో 8 కేంద్రాల పరీక్షల నిర్వహణ.. అందులో 4 పరీక్షా కేంద్రాలు చిత్తూరు జిల్లా పరిధి లో,4 పరీక్షా కేంద్రాలు చెన్నై లో. ఏపీ మెగా డీఎస్సీ 2025 గ్రీవెన్స్ సెల్ నెంబర్: 9032185001





చిత్తూరు, స్వర్ణ సాగరం,జూన్ 05

ఈనెల 6వ తేదీ శుక్రవారం నుంచి నిర్వహించే ఏపీ మెగా డీఎస్సీ – 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ మెగా డీఎస్సీ – 2025 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీ మెగా డీఎస్సీ – 2025,ఉపాధ్యాయ అర్హత పరీక్ష ను జూన్ 6వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షా కేంద్రాలలో నిర్వహణ ఉండాలన్నారు.

అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను నిర్ణయించుకోవడంలో భాగంగా చెన్నైలో పరీక్ష కేంద్రంగా ఎంపిక చేసుకున్న వారికి అక్కడే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చిత్తూరు జిల్లాకు సంబంధించి మొత్తం ఎనిమిది పరీక్ష కేంద్రాలు ఉండగా అందులో 4 పరీక్ష కేంద్రాలు చిత్తూరు జిల్లాలో, మరో నాలుగు పరీక్ష కేంద్రాలు చెన్నైలో ఉన్నాయని చెన్నైలో నిర్వహించే పరీక్ష కేంద్రాల నిర్వహణ కూడా చిత్తూరు జిల్లా విద్యాశాఖచే పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.చిత్తూరు జిల్లాలోని 4 పరీక్ష కేంద్రాలలో 22,046 మంది ఈ పరీక్షలకు హాజరవుతుండగా...చెన్నై లోని 4 పరీక్ష కేంద్రాలలో 1,484 మంది అభ్యర్థులు పరీక్షకుహాజరవుతున్నారన్నారుప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ – 2025 పరీక్షల సజావు నిర్వహణకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు తో పాటు 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. ఆర్ డి ఓ లు వారి పరిధిలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ ఉండాలన్నారు. పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ కిట్టు తో కూడిన ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలని అభ్యర్థులకు అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు.పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని ఆదేశించారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ఉన్న గ్రీవెన్స్ సెల్ నెంబర్. 9032185001 కు సంప్రదించ వచ్చునన్నారు.

చిత్తూరు జిల్లా లో పరీక్షా కేంద్రాల వివరాలు.

1. శ్రీనివాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ (సీతమ్స్),మురకంబట్టు చిత్తూరు. 2. శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఆర్ వి ఎస్ నగర్, చిత్తూరు3. వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పి. కొత్తకోట, తిరుపతిచిత్తూరు హైవే, చిత్తూరు.4. మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, పలమనేరు.

చెన్నైలో పరీక్ష కేంద్రాల వివరాలు

1. బ్లూ లోటస్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, నెహ్రూ నగర్ ఓఎంఆర్ రోడ్ చెన్నై ,టిఎన్ –6000412. చెవాలియర్ టి. థామస్ ఎలిజబెత్ కాలేజ్ ఫర్ ఉమెన్,మేరీల్యాండ్, సెంబియన్,పెరంబూరు,చెన్నై,టిఎన్ ‐600011. 3. మహాలక్ష్మి టెక్ క్యాంపస్, నెంబర్.1,భారతీయర్ స్ట్రీట్, ప్రశాంతి నగర్,చెన్నై,టిఎన్ – 600044.4. ప్రిన్స్ డా.కె. వాసుదేవన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, మంబాక్కమ్ – మేడవాక్కం మెయిన్ రోడ్డు,చెంగల్పట్టు డిస్ట్రిక్ట్,చెన్నై, టిఎన్ ‐ 600127.

# ప్రజా ప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణ సాగరం జూన్ 05

ప్రజా ప్రగతి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం బి ఎన్ కండిగ మండలంలోని కృష్ణాపురం గ్రామమునందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు ప్రజా ప్రగతి ట్రస్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ నాగరాజ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరి పైన ఉన్నదని ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగించడం వల్ల కాలుష్యం ఎక్కువగా ఉన్నదని ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు భూముల కలిసి భూమిని పాడు చేస్తున్నాయని ఇవి ఎప్పటికీ భూమిలో కరగవని ప్రతి ఒక్కరూ ఇలాంటి ప్లాస్టిక్ని నిషేధిస్తామని ప్రతి ఇంటి దగ్గర ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు పెంచుతామని నిర్ణయించుకుని వాళ్ళని తెలియజేయడం జరిగింది తర్వాత ప్రజాప్రతిష్టస్తోంది ఏ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అనేక రకాలైన రసాయని ఎరువులు భూమిలో పంటకు ఉపయోగించడం వలన భూమి కాలుష్యం అయిందని మరియు కంపెనీలు వ్యర్థాలు వలన గాలి మరియు నీరు కలుషితమవుతున్నదిని ప్రతి ఒక్కరూ తమ అవసరాలకు చెట్లను నిర్లక్ష్యంగా నరకడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని భూమి లో సారవంతం పెంచాలని దీని కొరకు జీవన ఎరువులు జీవామృతం ఘనజీవామృతం కషాయి లాంటివి పంటలకు రైతులు ఉపయోగించాలని ఇలాంటి పంటలు నుండి వచ్చిన ధాన్యాలు చిరుధాన్యాలు కూరగాయలు పండ్లు తినడం వలన మానవ జీవితాలు ఆరోగ్యంగా ఉంటాయని ప్రతి పౌరుడు పర్యావరణాన్ని కాపాడవలసినటువంటి బాధ్యత ఉన్నదని తెలియజేయడం జరిగింది తర్వాత ఎక్స్ ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం వలన ఓజోన్ పొర దెబ్బతింటున్నదిని దాని కారణంగా వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయని ఇవి మానవాళి మనుగడను దెబ్బతీస్తాయని తెలియజేయడం జరిగినది తర్వాత సంఘమిత్ర రమణయ్య మాట్లాడుతూ పర్యావరణం కాపాడడంలో చెట్లు ముఖ్యమైన బాధ్యత వహిస్తున్నాయని అలాంటి మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం నందు ప్రజా ప్రగతి ట్రస్ట్ సిబ్బంది ఓంకార్ తిరుపాల్ మరియు మహిళా సంఘ సభ్యులు పిల్లలు పాల్గొనడం జరిగినది





# రొయ్యల కోల్డ్ స్టోరేజ్ లో కార్మికుడు అనుమానస్పద మృతి

**మంబట్టు సెజ్ పరిధిలోనీ ప్రముఖ రోయల్ పరిశ్రమలో ఉద్యోగి అనుమానస్పద మృతి**

**పెయింట్ పనుల చేస్తూ హఠాత్తుగా జారిపడి అక్కడికక్కడే మృతి**

**ప్రథమ చికిత్స కొరకు అందుబాటులో లేని వైద్య పరికరాలు అంతేకాక ప్రమాదాలు సంభవించినప్పుడు క్షతగాత్రులను ఆస్పత్రి తరలించేందుకు పరిశ్రమలో లేని అంబులెన్స్**

**భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమ యాజమాన్యం**

**మృతుడు కుటుంబానికి నష్టపరహానాన్ని అందించే ప్రయత్నం చేయని పరిశ్రమ యాజమాన్యం**

**భాస్కర్ పక్షవాతం మరియు గుండెపోటు రెండు ఒకేసారి రావడంతో మృతి చెందినట్లు కంపెనీ యాజమాన్యం నమ్మ బలికించే ప్రయత్నం**

స్వర్ణసాగరం,తడ/సూళ్లూరుపేట జూన్ :

ప్రముఖ ప్రైవేట్ పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించడంలో పరిశ్రమలు విఫలం చెందుతున్నాయి.పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించని కారణంగా అభం శుభం తెలియని కార్మికులు మృత్యువాత పడుతున్నారు ఇలాంటి ఘటనలు ప్రైవేట్ పరిశ్రమ హైసన్ లో ఎన్నో ఘటనలు చోటు చేసుకోవడంతో విషయం బయటకు పోకనివకుండా గోప్యంగా పరిశ్రమ యాజమాన్యం అణచివేస్తుందని పరిశ్రమ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్న పరిశ్రమలు భద్రత ప్రమాణాలపై సేఫ్టీ మెజర్మెంట్ శాఖ అధికారులు ప్రతి మూడు నెలలకు తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు మాత్రం నామమాత్రపు తనిఖీలతో మామూళ్ల మత్తులోకి జారుకుంటున్నారు.అధికారి అయంత్రాంగం అద్భుత ప్రమాణాలను పాటించని పరిశ్రమలపై చట్టపరమైన చర్యలు చేపట్టకుండా పరిశ్రమ యాజమాన్యాలతో చేతులు కలిపి అమాయక కార్మికుల ప్రాణాలను పట్టణ పెట్టుకుంటున్నారు. విధి నిర్వహణలో ఉన్న కార్మికులకు పరిశ్రమలు ఇన్సూరెన్స్,ఈఎస్ఐ,పిఎఫ్ వంటి సదుపాయాలను కల్పించి వారి కుటుంబాలకు అందజేయాల్సి ఉంటుంది.ప్రస్తుతం పలు పరిశ్రమల్లో ఇలాంటి భద్రతా ప్రమాణాలు పాటించడంలో విఫలం చెందుతూ కార్మికులను రోజువారి కూలీల పరిగణిస్తున్నాయి.వివరాలు తడా మండలం మంబట్టు సెజ్ పరిధిలోని రొయ్యలు ఎక్స్పోర్ట్ కోల్డ్ స్టోరేజ్ హైసన్ పరిశ్రమల్లో బుధవారం విషాద సంఘటన



నెలకొంది.పేళతుర్ భాస్కర్ దంపతులు హౌస్ కీపింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు.రోజుల భాస్కర్ దంపతులు విధులు నిమిత్తం హైసన్ పరిశ్రమకు విధులు నిమిత్తం హాజరయ్యారు. పేళతుర్ భాస్కర్ (57) పెయింటింగ్ పనులు నిమిత్తం ఐసన్ పరిశ్రమలో కుదిరాడు.ఈ నేపథ్యంలో బుధవారం విధుల్లో భాగంగా పెయింటింగ్ చేస్తూ జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిప్యారు.ఈ నేపథ్యంలో పరిశ్రమ యాజమాన్యం మాత్రం కుటుంబ సభ్యులను తప్పుదారి పట్టించే ప్రయత్నంలో భాగంగా పేళాత్తూర్ భాస్కర్ అపస్మానికస్థితిలోకి జారుకోగా భాస్కర్ ను సూళ్లూరుపేటలోని ప్రముఖ ప్రైవేట్ వైద్యశాలకు తరలించడం జరిగింది,ఆసుపత్రి వైద్యులు పక్షవాతం, గుండెపోటు రెండు ఒకేసారి రావడంతో సరైన వైద్యం అందక మృతి చెందినట్లు ప్రముఖ ప్రైవేట్ వైద్యశాల వైద్యులు ధ్రువీకరించారని పరిశ్రమ యాజమాన్యం బుకాయిస్తూ తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసింది ఐసన్ పరిశ్రమ యాజమాన్యం అంటు కుటుంబీకులు ఆరోపించారు.అధికార యంత్రాంగం పరిశ్రమ యాజమాన్యంతో కుమ్మక్కై ఘటనలు సంభవించినప్పుడు పరిశ్రమల యాజమాన్యాలు గుట్టుచెప్పుడు కాకుండా మృత్యువాత పడే కార్మికుల కుటుంబీకులను అనిచివేసే ప్రయత్నంలో స్థానిక అధికార యంత్రాంగం సైతం పాలుపంచుకుంటుందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.12 నుంచి 15 వేలకు పొట్ట చేత పట్టుకుని దినసరి కూలీ కార్మికులుగా వెళ్లే కార్మికులకు ప్రమాదవశాత్తు జరగరాని ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతే పరిశ్రమ యాజమాన్యాలు కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి



బేరసారాలు కుదుర్చుకుని గోప్యంగా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పచెప్పే ప్రయత్నాలు చేస్తున్నాయి.ఇదివరకు ఇదే పరిశ్రమలో దృష్టికి రాని ఎన్నో ప్రమాదాలు నెలకొన్నాయి గుట్టు చెప్పుడు కాకుండా పరిశ్రమ కార్మికులకు సరైన సదుపాయాలు కల్పించకుండా కార్మికుల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్నారని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ కార్మికులకు జరగరాని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కడికి వెళ్లిన కార్మికులకు న్యాయం జరగడంలేదని,అధికార యంత్రాంగం కార్మికులకు న్యాయం చేయడంలో విఫలం చెందుతు పరిశ్రమ యాజమాన్యాలకు తొత్తులుగా మారుతున్నారని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.బుధవారం సాయంత్రం రొయ్యల కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమలో నెలకొన్న సంఘటన గోప్యంగా ఉంచి కుటుంబ సభ్యులతో పరిశ్రమ యాజమాన్యం బేరం కుదుర్చుకునే ప్రయత్నం చేస్తుండగా.ఆలస్యంగా ఆ నోట ఈ నోట సమాచారాన్ని అందుకున్న పాత్రికేయుల సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు.అప్పటికే మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి భాస్కర్ స్వగ్రామానికి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్న పరిశ్రమ యాజమాన్యాన్ని భాస్కర్ కుమారుడు అడ్డుకున్నాడు అక్కడ నుండి పోస్టుమార్టం నిర్వహించకుండా నిరాకరించే ప్రయత్నం చేయగా పాత్రికేయులను చూసిన పరిశ్రమ యాజమాన్యం కంగుతింది.పాత్రికేయులు యాజమాన్యం ప్రశ్నించగా పరిశ్రమలో ఎలాంటి ప్రమాదం సంభవించలేదని అనారోగ్య బారిన పడిన భాస్కర్ అపస్మార్క స్థితికి చేరుకుంటే పరిశ్రమ యాజమాన్యం వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడని పాత్రికేయులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిన ఐసన్ పరిశ్రమ యాజమాన్యం.కుటుంబ సభ్యులు డిమాండ్లను పరిశ్రమ యాజమాన్యం నిరాకరిస్తూ కేసు పెట్టుకోమంటూ మృతుడు భాస్కర్ కుటుంబాన్ని తెలియజేసి అక్కడి నుండి పరిశ్రమ యాజమాన్యం జారుకుంది.

# భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించాలనేదే తెలుగుదేశం పార్టీ ఉద్దేశ్యంతో

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందించాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. 2025 జూన్ 5వ తేదీన 34వ వార్డులో గాండ్ల తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి, శ్రీమతి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ, "పర్యావరణమే భావితరాల భవిష్యత్తు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోంది. ఋతువుల్లో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఎప్పుడంటే అప్పుడు వర్షాలు కురుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాలంటే చిన్నప్పటి నుంచే వారికి మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యతను వివరించాలి. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలి." అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భూమాతకు పచ్చని శోభను చేకూర్చాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, డాక్టర్ గుమ్మడిపూడి, దశరథ ఆచారి, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు మాజీ మండల



అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పేట బాలాజీ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కాళ్ళప్ప రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, నాగరాజు రెడ్డి, ఆర్ముగం, మురళి రెడ్డి, వజ్రం కిషోర్, వెంకటేష్ ప్రకాష్, ముని రాజా యాదవ్ తదితరులు పాల్గొని, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ద్వారా వందలాది మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ప్రజలు ఈ మొక్కలను తమ ఇళ్లలో, పరిసరాల్లో నాటి, పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారం అందించాలని కార్యకర్తలు కోరారు.అదేవిధంగా, ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని బొజ్జల బృందమ్మ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. 2025 జూన్ 5వ తేదీన 32వ వార్డు, రెవెన్యూ కాలనీలో జరిగిన కార్యక్రమంలో బృందమ్మ ప్రజలను సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారి పరిధిలో జరిగే పనులు వారే చేయాలి. ఏదైనా సమస్య ఉంటే శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలి. వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చొరవ చూపాలి. నిర్లక్ష్యం చేయకూడదు." అని బృందమ్మ నాయకులకు, కార్యకర్తలకు కచ్చితమైన సూచనలు చేశారు. ప్రజాసేవనే పరమావధిగా భావించి పనిచేయాలని, ప్రజల నమ్మకాన్ని కష్టపడి గెలుచుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు ఇన్చార్జి పోలూరు శ్రీనివాసరెడ్డి, బీసీ నాయకులు మునిరాజ యాదవ్, మైనార్టీ నాయకులు షేక్ షాబుద్దీన్, లోకేష్ ఆచారి, కళప్పరెడ్డి, హరి, చందు, పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కార్యాచరణ రూపొందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.



# ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన శేషాద్రి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 5





ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినం సందర్భంగా బంగారుపాళ్యం గ్రేడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శేషాద్రి మరియు చిత్తూరు జిల్లా పలమనేరు అర్బన్ హెల్త్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పలమనేరు కాకతోపు ప్రభుత్వ వైద్యశాల ఆవరణ యందు గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ శేషాద్రి మరియు అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ చందన ప్రియ సివిల్ అసిస్టెంట్ సర్జన్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. డాక్టర్ చంద్రప్రియ మాట్లాడుతూ మా వైద్యశాల ఆవరణలో గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు నా తండ్రి శేషాద్రి మొక్కలు నాటడం చాల సంతోషం గా ఉందని అలాగే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయలందు మొక్కలు నాటితే రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ చేయవచ్చని కనుక ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు

# ఉరి వేసుకుని తాపీ మేస్త్రీ ఆత్మహత్య

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి



ఉరి వేసుకుని తాపీ మేస్త్రీ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పట్టణంలోని ముత్తరాశిపాలెంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. టూ టౌన్ సీఐ నాగార్జునరెడ్డి కథనం మేరకు.. ముత్తరాశిపాలెంకు చెందిన ధనంజయులు (42) తాపీ మేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యానికి అలవాటు పడ్డ ధనంజయులు రెండు రోజుల కిందట అతని భార్యతో గొడవపడ్డాడు. ఈ కారణంగా అలిగిన ఆమె వారి పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన ఆయన బుధవారం అర్ధరాత్రి అందరూ పడుకున్న తర్వాత ఇంట్లోనే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. వెంటనే గుర్తించిన కుటుంబీకులు ధనంజయులను శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం







గ్రామాల్లోని ఖాళీ స్థలంలో మొక్కలను నాటించండి: బాలల సంఘం సభ్యులు

స్వర్ణ సాగరం-ఏర్పేడు జూన్ 5

ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో CRY- బెంగళూరు వారి సహకారంతో చింతలపాలెం, పల్లం, బండారల్లి గ్రామంలో బాలల సంఘాలు నిర్వహించి ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సంబంధించి పిల్లల చేత పలు రకాల కార్యక్రమాలు చేయించడం జరిగింది. తమ గ్రామంలోని పంట పొలాల గురించి, వృక్షజాతుల గురించి, అంతరించిపోతున్న కొన్ని మొక్కల గురించి పిల్లలకు వివరించడం జరిగింది. జీవవైవిద్యంలో భాగంగా ప్రతి జీవరాశిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఈ సందర్భంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు పర్యావరణానికి సంబంధించిన చిత్రలేఖనం, కథలు, వ్యాసాలు రాయడం జరిగింది. తమకు ఇష్టమైన చెట్టుకు సంబంధించిన అనేకమైన తీపి జ్ఞాపకాలను "జ్ఞాపకాల చెట్టు" అనే శీర్షికతో ప్రగతి సంస్థ వారు పిల్లల చేత వారి తీపి గుర్తులను నెమరు వేసుకునే విధంగా కార్యక్రమాలను చేపట్టడం. ముఖ్యంగా 15 నుండి 18 సంవత్సరాల పిల్లలు తమ బాల్యం నుండి ప్రస్తుత దశ వరకు గ్రామంలోని చెట్లతో వారికి ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.ప్రగతి స్వచ్ఛంద సంస్థ నుండి ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ మంజూష ,గారు ఏర్పేడు మండల కో ఆర్డినేటర్ శిరీష గారు మరియు సి ఓ లు వెంకటేష్,మురుగయ్య పాల్గొనడం జరిగింది..

# శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి పట్టణంలో శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద 47వ వారం ఈ కార్యక్రమం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు నిస్వార్థ సేవ చేస్తున్న నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట బ్రదర్స్ (పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి), గంధం శ్రీను, తేజ, హరి, మనీ, లక్ష్మణ్, యాసిన్ భాష, ముని చంద్ర, సాయి, రాజా, వెంకటేష్, చందు యాదవ్, నాగరాజు, ముని కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీమతి కవిత, శ్రీమతి బత్తెమ్మ, శ్రీమతి శారద, శ్రీమతి గాయత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు చేరవేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. అన్నదాన కార్యక్రమం ద్వారా అవసరంలో ఉన్నవారికి ఆహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని నిర్వాహకులు తెలియజేశారు. శ్రీ పవన్ కళ్యాణ్ ఆదర్శాలను అనుసరించి సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషిస్తామని వారు వెల్లడించారు.

# కాణిపాకం మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

కార్యక్రమంలో పుణ్య సముద్రం గ్రామస్తులు

కాణిపాకం జూన్ 5 స్వర్ణ సాగరం



ఘనంగా కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ జన్మదిన వేడుకలు. గురువారం పుణ్యసముద్రం గ్రామంలో కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు జన్మదిన వేడుకలను పండగల చేసుకున్న గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో పార్థసారథి కుమార్ జ్యోతి రాజుపతి మునేంద్ర శారద మాలశ్రీ మంజు కళ్యాణి రేఖ గ్రామంలోని ప్రజలందరూ కలిసి వైభవంగా నిర్వహించారు, పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ గ్రామ మహిళలకు పసుపు కుంకం గాజులు చీర పంపిణీ చేశారు, అనంతరం కేక్ కట్ చేసి కార్యక్రమానికి వచ్చిన అందరికీ పంచిపెట్టారు, అనంతరం 150 మందికి భోజనాల కార్యక్రమం నిర్వహించారు.

# పచ్చదనంతో గ్రామ సీమలు





ఏర్పేడు స్వర్ణ సాగరం జూన్ 5

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండలం లోని చింతలపాలెం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అధికారులు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యానికి చెట్లు పెరగడం చాలా అవసరం అన్నారు ప్రకృతి విపత్తులు ఎదుర్కొనేందుకు స్వచ్ఛమైన గాలి లభించే క్రమంలో మొక్కలు నాటడం ఎంతో అవసరమన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం సర్పంచ్ బాల ప్రసాద్ యాదవ్, టిడిపి నాయకులు రమణయ్య పంచాయతీ సెక్రెటరీ ప్రసన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యం కాపాడుకోవాలి



పెళ్లకూరు స్వర్ణసాగరం జోన్ 5.

పర్యావరణం సమతుల్యాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత దొమ్మరాజు సత్యనారాయణ రాజు వెల్లడించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోసనూరు, రాజుపాలెం గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం వల్ల వాయు కాలుష్యం అంతరించి పర్యావరణం సమూల్యంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భూమిపై 33% ఉండాల్సిన అడవులు కాలక్రమమైన తగ్గిపోతుండటం వల్ల ఓజోన్ పొర దెబ్బతిని వాతావరణం లో పెనుమార్పుల సంభవిస్తున్నాయని చెప్పారు. అందువల్ల మానవ మనుగడకు ముప్పు పొంచి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలతో అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. ఆనాటి అశోకుని కాలంలో రోడ్లకు ఇరువైపులా మొక్కల నటించిన విషయాన్ని అందరూ గుర్తుంచుకొని విధిగా మొక్కలు నాటాలని సూచించారు. వాయు కాలుష్యం వల్లే మానవజాతి పలు రకాల వ్యాధుల బారిన పడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి "ప్రతిభ" అవార్డుకు ఎంపికైన "విద్యానికేతన్" విద్యార్థిని దీపిక..

వి.కోట స్వర్ణ సాగరం జూన్ 05



చిత్తూరు జిల్లా వి.కోట పట్టణంలో అతి తక్కువ కాలంలో ప్రారంభమై సంచలన విజయాలకు చిరునామాగా మారిన విద్యానికేతన్ విద్యాసంస్థలు మరోమారు తన సత్తా ప్రతిభ అవార్డుల్లో నిరూపించుకుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏటా ఇంటర్ పూర్తయిన విద్యార్థులను ప్రతిభ అవార్డు పేరిట 20,000/- నగదు, ప్రశంసాపత్రంతో ప్రోత్సహించడం మనకు విదితమే. అందులో భాగంగా ఈ సంవత్సరం విద్యానికేతన్ కళాశాలలో బైపీసీ విభాగంలో చదివిన దీపిక (నెం. 2520223223) 949 మార్కులు సాధించి మొదటిసారి ప్రతిభ అవార్డుకు ఎంపికైందని కళాశాల కరస్పాండెంట్ డా.ఎస్ ఆర్ ఆర్ దామోదర్ రెడ్డి తెలిపారు. విద్యార్థిని అభినందిస్తూ, మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత దీపిక మాట్లాడుతూ తనకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు తీసుకునే గొప్ప అవకాశం దక్కడం సంతోషంగా ఉందని,కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపింది. ఇంతటి గొప్ప అవార్డు రావడానికి కారణమైన కళాశాల అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం గణేష్ రెడ్డి, సతీష్ ,హర్ష, ప్రిన్సిపల్ యుగంధర్ రెడ్డి, మునిరత్నం ,సంధ్యారాణి ,తుకారామ్ తదితరులు పాల్గొన్నారు.

# రన్నర్స్ గా చిత్తూరు జట్టు

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి



గుంటూరు వేదికగా జేశాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి జిల్లాల అక్రిడిటేషన్ జర్నలిస్టుల రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు రన్నర్స్ గా నిలిచింది. కప్ గెలవకున్నా అభిమానుల మనసు మాత్రం గెలుచుకుంది. గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం మధ్యాహ్నం ఉమ్మడి చిత్తూరు, ఉమ్మడి కడప జిల్లా జట్లు ఫైనల్లో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన కడప జట్టు 16 ఓవర్లకు గాను 169 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ప్రతిగా చేధనకు దిగిన చిత్తూరు జట్టు చేధనలో చతికిల పడింది. బ్యాటర్లు విఫలం కావడంతో ఏ దశలోనూ లక్ష్యం చేరుకునే పరిస్థితి కనిపించలేదు. 16 ఓవర్లకు 135 పరుగులే చేసి ఓటమిని అంగీరించింది. అంతకముందు ఆదివారం ఉదయం జరిగిన ఉత్కంఠకరమైన సెమీఫైనల్ మ్యాచ్ లో అత్యంత బలిష్టమైన వెస్ట్ గోదావరి జట్టును చిత్తూరు జట్టు ఓడించి ఫైనల్ కు చేరుకుంది.

# పాట ఉన్నంత వరకు బాలూకి మరణం లేదు

## ఆకట్టుకున్న బాలూ జ్ఞాపకాల్లో 'ఓ సాయంత్రం'

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

పాట ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో దిగ్గజ గాయకుడు, పద్మ విభూషణ్ శ్రీపండితారాధ్యుల బాలసుబ్రమణ్యం బతికే ఉంటారని వక్తలు కొనియాడారు. బాలసుబ్రమణ్యం సమైక్య వాదిగా, ప్రజా కవిగా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారంటూ కీర్తించారు. ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతిని పురస్కరించుకుని స్థానిక జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం రాత్రి ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో బాలూ జ్ఞాపకాల్లో ఓ సాయంత్రం పేరిట పాటల పోటీలు నిర్వహించారు. చిత్తూరు, నెల్లూరు రెండు ఉమ్మడి జిల్లాల నుంచి 55 మందికి పైగా గాయకులు పోటీల్లో పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన పోటీలు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. వర్ధమాన గాయకులు బాలూ జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సోలో, డ్యూయెట్ సాంగ్ లతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ప్రథమ బహుమతిని టీ.నందిని( శ్రీకాళహస్తి), ద్వితీయ బహుమతిని ఎం.శివకుమార్(చంద్రగిరి), తృతీయ బహుమతిని పి.విజయకుమార్(నెల్లూరు), కన్సోలేషన్ బహుమతిని రూపేష్ (శ్రీకాళహస్తి) గెలుచుకున్నారు. న్యాయ నిర్ణేతలుగా ఏ జగన్మోహన్ రావు, డాక్టర్ ఆమూరి సుబ్రమణ్యం, ఎం.కవిత లు వ్యవహరించారు. ప్రభు ల్యాబ్ ప్రోపరైటర్ మురళి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రజానాట్యమండలి శ్రీకాళహస్తి డివిజన్ కార్యదర్శి గెడి వేణు, కే సెల్వ రాజు, కే హరికృష్ణ. కె గురునాథం, వై కుమార్, జి. సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా తీర్పును అవమానించడమే

స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి



కూటమి ప్రభుత్వం కొలువు దీరిన రోజున జగన్ విద్రోహ దినంగా పేర్కొంటూ నిరసన తెలపడం ప్రజా తీర్పును అవమానించడమేనని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు గురువారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ను నమ్మిప్రజలు అధికారం ఇచ్చిన పాపానికి నాసిరకం మద్యం సరఫరా చేసి, వేల కోట్ల రూపాయలు దోచుకొని అదే పేదల ప్రాణాలు బలితీసుకున్న జగనాసురుడిపై కష్ట జీవులు విజయం సాధించిన సుదినం జూన్ 4 అని గుర్తు చేశారు. మరోసారి జగన్ కు ప్రజలు ఓటు ద్వారానే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# క్లస్టర్ రోడ్డును పరిశీలించిన కలెక్టర్

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి



విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ విస్తరణ పనుల్లో భాగంగా తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల సరిహద్దుల నడుమ నిర్మిస్తున్న క్లస్టర్ రోడ్డు నిర్మాణ పనులను గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో రెండు మండలాల మధ్య ఏవైనా భూ వివాదాలు ఉన్నాయా..! అంటూ ఆరా తీశారు. ఇప్పటికే నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న మదనపల్లి నాయుడుపేట జాతీయ రహదారిని, త్వరలో నాలుగు లేన్ల జాతీయ రహదారిగా విస్తరించనున్న కేటీ రోడ్డును కలుపుతూ ఈ క్లస్టర్ రోడ్డు నిర్మితమవనుంది. తొట్టంబేడు మండలంలోని రౌతు సూరమాల, బుచ్చినాయుడు కండ్రిగలోని పెల్లేటివారి కండ్రిగ, ఆలత్తూరు గ్రామాల మీదుగా పల్లమాల వరకు సుమారు 9.2 కిలోమీటర్ల మేర క్లస్టర్ రోడ్డు నిర్మాణం జరగనుంది. ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ రోడ్డు నిర్మాణానికి రూ.72 కోట్లు వెచ్చించింది. ప్రస్తుతం పనులు ప్రాథమిక దశలో ఉన్నాయి. రౌతు సూరమాల పరిధిలో 2300 ఎకరాలను ఏపీఐఏసి సేకరించి విశాఖ చెన్నై ఇండస్ట్రియల్ కారిడారుకు అప్పగించింది. బుచ్చినాయుడుకండ్రిగ మండల పరిధిలో కొంతమేర భూసేకరణ పెండింగ్ లో ఉందని కలెక్టర్ తెలిపారు. క్లస్టర్ రోడ్డు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయడంతో పాటు భూ వివాదాలను కూడా పరిష్కరించాలంటూ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఈఓ

కాణిపాకం జూన్ 5 స్వర్ణ సాగరం



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఈవో పెంచల కిషోర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం డార్మెటరీ హాల్ ముందు భాగం ఖాళీ ప్రదేశం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అధిక సంఖ్యలో దేవత వృక్షాలను నాటడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఏఈఓ లు ధనంజయ, హరి మాధవరెడ్డి, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపర్డెంట్ వాసు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవాన మొక్కలు నాటిన ఎంజీ రెడ్డి



రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 05

ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు వన మహోత్సవం 2025 పురస్కరించుకొని రేణిగుంట పట్టణం నుండి గ్రామ పంచాయితీ ఆవరణంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్ఫూర్తితో రేణిగుంట టిడిపి యువనేత ఎంజిరెడ్డి, బుల్లెట్ రాజా, సోము శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, విద్యాసాగర్, సుమన్, పవన్ మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అండగా నిలబడండి... ఉచిత సేవకులు

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి



న్యాయం కోసం పోరాడుతున్న తమకు అండగా నిలబడాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ఉచిత సేవకులు గురువారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్యకు విన్నవించారు. 2014 నుంచి ఉచిత సేవకులుగా పనిచేస్తున్న 12 మందికి వేతనాలు ఇవ్వకుండా ఆలయ అధికారులు అన్యాయం చేస్తున్నారంటూ వారు వాపోయారు. గత ట్రస్ట్ బోర్డు ఉచిత సేవకులకు వేతనాలు ఇవ్వాలని దేవదాయ శాఖకు విన్నవించడంతో, అందుకు ఆమోదం తెలుపుతూ కమిషనర్ జీవో జారీ చేశారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమను పక్కనపెట్టి, కొత్తవారిని విధుల్లోకి తీసుకున్నారంటూ వాపోయారు. పుల్లయ్య స్పందిస్తూ కార్మికులు, పీడితుల పక్షాన సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటూ పోరాడుతుందని హామీ ఇచ్చారు.

# నేడు నూతన ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవం

## పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

కాణిపాకం జూన్ 5 స్వర్ణ సాగరం

నేడు నూతన ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ప్రారంభించనున్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్.ఐరాల మండలం లోని కాణిపాకం ప్రైమరీ హెల్త్ సెంటర్ లో రూ.50 లక్షల వ్యయం తో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ అదనపు భవనం 06.06.2025 వ తేదీ మధ్యాహ్నం 12.00 గం. లకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి .మురళీ మోహన్ ప్రారంభోత్సవం చేయనున్నారు ఈ కార్యక్రమమునకు మండల అధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు, మండల , జెడ్పీటీసీ సభ్యులు వి. సుచిత్ర కన్నయ్య నాయుడు, ఐరాల ఎంపీటీసీ సభ్యులు, అందరూ సర్పంచులు మరియు మండలంలోని అన్నీ డిపార్ట్మెంట్ ల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసినదిగా మండల ఎంపీడీవో ధనలక్ష్మి కోరారు.

# బక్రీద్ పండుగ అవాంచనీయ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు





## డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 05

ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ పర్వదినం సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు.ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం కనిగిరి డీఎస్పీ కార్యాలయంలో కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ కనిగిరి సీఐ ఖాజావలి ఎస్సై శ్రీరామ్ ఆధ్వర్యంలో వివిధ మసీధుల మత పెద్దలతో ముందుగా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని వివిధ మసీదుల యొక్క మత పెద్దలకు ముందుగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం పండుగ జరుపుకునే ప్రదేశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు మతసామరస్యం పాటించాలని,గొడవలాంటివి చేస్తే చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని మత పెద్దలకు తెలుపుతూ, పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు.ఎవరైనా అవాంఛనీయ సంఘటన పాల్పడిన వాళ్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడును అని తెలియ జేశారు.

# తిరుపతి జిల్లాలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర (SRKVM-I) స్టూడెంట్ కిట్స్ పంపిణీపై రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ






స్వర్ణ సాగరం-ఏర్పేడు జూన్ 5

తిరుపతి జిల్లా వ్యాప్తంగా "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర - <SXø- (%SRKVM-I%) పథకంలో భాగంగా విద్యార్థులకు సరఫరా చేయనున్న స్టూడెంట్ కిట్స్ పంపిణీ ప్రగతిపై రాష్ట్ర అబ్జర్వర్ మరియు డిప్యూటీ డైరెక్టర్ అదనపు అనురాధ మేడం గారు ఈరోజు జిల్లాలో పర్యటించారు. ఆమె చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్, తిరుపతి అర్బన్ మరియు ఏర్పేడు మండలాలలోని స్టాక్ పాయింట్లను సందర్శించి పంపిణీ క్రమాన్ని సమీక్షించారు.

**స్టూడెంట్ కిట్స్ లో కలిపిన వస్తువులు:**

ఈ కిట్స్‌లో విద్యార్థుల విద్యా అవసరాలకు అనుగుణంగా క్రింది వస్తువులు ఉన్నాయి:

- టెక్స్ట్ బుక్స్
- వర్క్ బుక్స్
- నోట్ బుక్స్
- పిక్టోరియల్ డిక్షనరీ
- ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ
- పాఠశాల బ్యాగ్
- బెల్ట్‌జి
- షూస్‌జి
- మూడు జతల యూనిఫామ్ క్లోత్స్

అనురాధ మేడం గారు తన పర్యటన సందర్భంగా మాట్లాడుతూ, "ఈ ఏడాది సరఫరా చేసిన వస్తువులు గత సంవత్సరంతో పోల్చితే గణనీయంగా మెరుగైన నాణ్యత కలిగి ఉన్నాయి. ముఖ్యంగా షూస్ మంచి ప్యాకింగ్‌తో మరియు మన్నికగా ఉన్నాయి," అని ప్రశంసించారు.

పంపిణీ ప్రగతిపై వివరాలు:

జిల్లాలో ఇప్పటికే మ?తా వస్తువులు మండలాల స్టాక్ పాయింట్ల నుండి పాఠశాలలకు చేరినవి.

షూలు మరియు యూనిఫామ్స్ మాత్రమే తరలింపు దశలో ఉండగా, అవి కూడా సోమవారం నాటికి ప్రతి పాఠశాలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నారు.

రాష్ట్ర స్థాయి అధికారులు పంపిణీ వ్యవస్థపై తగిన పర్యవేక్షణ చేస్తూ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

**సిసిహెచ్ శిక్షణలో సందేశం:**

తిరుపతి అర్బన్ మండలంలో నిర్వహిస్తున్న సిసిహెచ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అనురాధ మేడం గారు, "విద్యార్థుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు శుభ్రత, పోషకాహారం ఎంతో అవసరం. అందుకే వారికి నాణ్యమైన భోజనం అందించేందుకు వంటశాలలు ఉత్తమంగా పనిచేయాలి," అని సూచించారు.

**విద్యాశాఖ అధికారులకు సూచనలు:** కలెక్టరేట్ లో నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారుల సమావేశంలో ఆమె పేర్కొన్న ముఖ్యాంశాలు:

ప్రతి మండల విద్యాశాఖ అధికారి తమ మండలానికి వచ్చిన కిట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలి.

నాణ్యత లోపాలుంటే వాటిని వెంటనే రిటర్న్ చేయాలి.

తక్కువ వస్తువులు వచ్చినా, అదనపు అవసరాలున్నా, వెంటనే జిల్లా స్థాయి ఏపీసీ తెలియజేయాలి.

12వ తేదీ లోగా అన్ని కిట్స్ విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలి.

**విశిష్టుల పాల్గొనటం:** ఈ పర్యటనలో ఏపీసీ శ్రీ జి. గౌరీశంకర్ గారు, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్రీ ఈ. సురేష్ గారు, మండల విద్యాశాఖ అధికారులు, సీఆర్పీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**తుదిశాఖ వ్యాఖ్య:**"విద్యార్థులకు అందుతున్న ప్రతి వస్తువు వారిలో నైపుణ్యం, నైతికత, మరియు వ్యక్తిత్వ అభివృద్ధిని కలిగించాలి. అందుకు మనం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి," అని అనురాధ మేడం పేర్కొన్నారు.

# చెట్లు ఉంటేనే మానవ మనుగడ - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి





## చెట్లు నాటి వాటిని పెంచడాన్ని యువత ఫ్యాషన్ గా తీసుకోవాలి - తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపు

రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 05

పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట పాత చెక్ పోస్ట్ కూడలిలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ తో కలిసి చెట్లను నాటి నీరు పోశారు. అనంతరం తుడా వైస్ చైర్మన్ మౌర్య పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ముందు చూపుతో స్వర్గీయ ఎన్టీ రామారావు అనేక ప్రాంతాలలో హెలికాప్టర్ ద్వారా విత్తనాలు చల్లి చెట్లను వనాలకు అభివృద్ధి చేసారని అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం హరితాంధ్ర విజన్ తో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటించారని గుర్తు చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కూడా నియోజకవర్గంలో లక్షలాది మొక్కలు నాటించారని నేడు శ్రీకాళహస్తి మొత్తం పచ్చదనంతో ఉందంటే ఆయన ముందు చూపేనని పేర్కొన్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి బయట ప్రతి ఒక్కరు పొల్యూషన్ తో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పొల్యూషన్ తగ్గాలన్న, మనిషి ఆరోగ్యం గా జీవించాలన్న చెట్లు నాటడం ఒకటే మార్గమని పేర్కొన్నారు. యువత చెట్లను నాటి వాటిని పెంచడం ఒక ఫ్యాషన్ గా తీసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తుడా పరిధిలో దాదాపు 30 లక్షల మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నామన్నారు. రేణిగుంట లో ఉన్న చెరువులను కూడా తుడా నిధులతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నెక్స్ట్ జనరేషన్ బాగుండాలంటే ప్రస్తుతమున్న మన జనరేషన్ మొక్కలు నాటక తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు తుడా, అటవీ పర్యావరణ శాఖ అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను సంపూర్ణంగా నిర్మూలిద్దాం

## కార్మిక శాఖ అధికారులు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ, రేణిగుంట పట్టణ పోలీసు మరియు ఇతర చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్స్ కలిసికట్టు గా ముందడుగు

రేణిగుంట స్వర్ణ సాగరం జూన్ 05

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 01-06-2025 నుండి 30-06- 2025 వరకు నిర్వహించే బాల కార్మికుల రెస్క్యూ ఆపరేషన్ లో భాగంగా 05-06-2025 తేదీన బాలకార్మిక నిర్మూలనకై రేణిగుంట పట్టణం లో ప్రత్యేకతనిఖీలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ చేపట్టిన బాల కార్మికుల నిర్మూలన ప్రోగ్రాం లో కార్మిక శాఖ అధికారులు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ, రేణిగుంట పట్టణ పోలీసు వారు మరియు ఇతర చైల్డ్ లైన్ డిపార్ట్మెంట్స్ కలిసి రేణిగుంట లో వివిధ వస్త్ర దుకాణాలు మరియు ఇతర హొటల్స్ లో బాల కార్మికులు ఎవరైనా పని చేస్తున్నారా అని తనిఖీలు చేశారు. బాల కార్మికులు ఎవరైనా ఉన్నారని అనుమానం కలిగిన చోట వారి వివరాలు తీసుకొని తదుపరి తగిన చర్యలు తీసుకున్నారు. ఈరోజు తనిఖీలు చేసిన కార్యక్రమంలో ఇద్దరిని అడల్సేంట్ లేబర్ గా పనిచేస్తున్నట్టు గుర్తించారు వారి వివరాలు అన్ని తనిఖీ చేసి తరువాత కార్మిక శాఖ అధికారులు దుకాణ యజమానులపై తదుపరి చర్యలు తీసుకుంటారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేపట్టిన చైల్డ్ లేబర్ రెస్క్యూ ఆపరేషన్ కార్యక్రమం ఎంతోమంది పిల్లలను బాల కార్మికుల నుండి విముక్తి పొందేలా చేసి బడి లో చేరి వారి భవిష్యత్తుని మంచి మార్గంలో తీర్చిదిద్దుకోడానికి దోహదపడుతుందన్నారు. కొన్ని రోజుల క్రితం సత్యవేడు మండలంలో జరిగిన బందీ కార్మికుడైన 9 సంవత్సరాల బాలుడు మృతి చెందడం నా మనసును కలిసి వేసిందన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల మరో బందీ కార్మికుడు మృతి చెందకుండా ఉంటుందని, ఈ కార్యక్రమంలో మేము కూడా భాగస్తులై ఎంతోమంది పిల్లలను పని నుండి విముక్తి కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు మేము కూడా కారణం అవుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్తులై బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ నుండి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఓంకార్ రావ్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎస్. చిన్నలాలెప్ప, కార్మిక అధికారులు జీ.రంగనాథ్, ఎం. ప్రవీణ్ కుమార్, కే.హేమా చారి, సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి ప్రగతి సంస్థ డైరెక్టర్ కే.వి. రమణ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, డిసిపిఓ సిబ్బంది రేణుక, ముని కోకిల, ఏఎస్ఐ మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.







## నగరకంటి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న

# వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 05



కనిగిరి పట్టణంలోని బ్రాహ్మణ కళ్యాణమండపంలో నగర కంటి శ్రీనివాసులు,శిరీష వివాహ వేడుకల్లో వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకట రత్నం పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో వెలిగండ్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ దమ్ము కేశవులు ఆగస్టిన్ పాల్గొన్నారు.

# రేషన్ పరేషన్

## ఒక్కరికి ఆరుసార్లు బయోమెట్రిక్

## మూడు నెల్ల బియ్యం పంపిణీలో ఆలస్యం

స్వర్ణ సాగరం డోర్నకల్ జూన్ 05



మూడు నెల్ల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. వర్షాకాలంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే సాఫ్ట్వేర్ సమస్యలు తలెత్తడంతో మూడు నెలల రేషన్ బియ్యం పొందేందుకు లబ్ధిదారులు రేషన్ దుకాణాల ముందు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తుంది. ఓ లబ్ధిదారుడు రేషన్ బియ్యం పొందాలంటే స్టేట్ గవర్నమెంట్ కి ఓసారి సెంట్రల్ గవర్నమెంట్ కి ఓసారి ఇలా ఆరుసార్లు వేలిముద్ర వేయాల్సి వస్తుండటం, ఒక్కొక్కసారి సిగ్నల్ అందకపోవడంతో రేషన్ బియ్యం పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకుముందు రెండు మూడు నిమిషాల్లోనే బియ్యం పంపిణీ చేసేవారని ఇప్పుడు ఒక్కొక్క లబ్ధిదారుడికి 20 నిమిషాల నుండి 30 నిమిషాల వరకు సమయం పడుతుందని డీలర్లు అంటున్నారు. వీటితోపాటు లబ్ధిదారునికి బియ్యం పంపిణీ చేసిన తర్వాత రేషన్ డీలర్ స్టాక్ నుండి కట్టు కావాలి కానీ స్టాక్ కట్ కాకపోవడంతో ఎంత స్టాక్ సరఫరా చేశారో అర్థంకాక డీలర్లు ఆందోళన చెందుతున్నారు.అలాగే మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో నిలువ ఉంచుకోడానికి షాపులలో స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందంటున్నరు. తంబింగ్ , సాఫ్ట్వేర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# భవిష్యత్తు తరాల కోసం పర్యావరణ పరిరక్షణ అవసరం


స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి







అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కెవిబిపురం మండలంలోని బై రాజు కండ్రిగ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కైలాసగిరి నందనవనం లో చెట్లు నాటి ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే అది ప్రజల ఆరోగ్యం వారి జీవనం ప్రమాదంలో పడుతుందన్నారు.అందువల్ల సహజ వనరులను రక్షించుకోవడం, కాలుష్యాన్ని నివారించడం అందరి కర్తవ్యం అన్నారు.పర్యావరణం వల్ల స్వచ్ఛమైన గాలి,నీరు,ఆహారం అందుతుందన్నారు.అయితే పర్యావరణ క్షీణత వల్ల కాలుష్యం పెరిగిపోయి అనేక వ్యాధులకు కారణం కావచ్చునన్నారు.అందుకని ప్రతి ఒకరు చెట్లు నాటడం ద్వారా పర్యావరణంపై మంచి ప్రభావం చూపుతుందన్నారు.ప్రధానంగా కార్బన్ డయాక్సైడ్ వంటి విషవాయులను చెట్లు పీల్చుకొని మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయన్నారు.కానీ సహజ వనరులను పరిమితంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా వనరుల కొరతను నివారించడానికి స్థిరమైన అభివృద్ధికి మార్గం వేస్తుంది అన్నారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు కూడా తెలుసుకోవాలన్నారు ప్రతి ఒక్కరు వారి ఇంటి దగ్గర కూడా మొక్కలు నాటు కోవాలన్నారు. నగరవనంలో ప్రపంచ పర్యావరణ వేడుకలు నిర్వహించారు, అటవీశాఖ అధికారులు 5000 మొక్కలను నటించడం చాలా మంచిదన్నారు.ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం %-% 2025 ను నిర్వహించడం జరిగింది అన్నారు, , ఈ నగర వనంలో రానున్న రోజుల్లో పాఠశాలలు ప్రారంభమైన రోజున ఒక్కొక్క పాఠశాల నుంచి విద్యార్థులను పిలిపించి ఈ నగరవరం లో లక్ష మొక్కలు నాటే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల నుంచి అంగన్వాడి సిబ్బందిని, చిన్నారి విద్యార్థులను పిలిపించి ఈ నగరవణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి, రానున్న రోజుల్లో ఈ నగరవనం అత్యంత అద్భుతంగా సుందరీ కారణంగా ముస్తాబై టూరిజంగా అభివృద్ధి చెందుతుందని పర్యాటకులను ఆకర్షిస్తుందని,ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా మొత్తం మీద ఐదు లక్షల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ వివేక్, సబ్ డి ఎఫ్ శివశంకర్ రెడ్డి, నాగభూషణం, శ్రీకాళహస్తి టెంపుల్ ఈఓ, ఆర్డీవో భాను ప్రకాష్, కెవిబి పురం ఇన్చార్జ్ తాసిల్దార్ మధుసూదన్ రావు, శ్రీకాళహస్తి తాసిల్దార్, ఆర్ ఓ లోకేష్, కాంట్రాక్టర్ నవీన్ కుమార్, ఇంజనీర్ నచికేట్, టిడిపి నాయకులు కె.వి.పురం మండలాధ్యక్షులు రామా%శీ%జుల నాయుడు, గోపిరెడ్డి, మునస్వామి యాదవ్,దొరబాబు నాయుడు, మాజీ ఎంపీపీ మనీ, రాయ పేడు సర్పంచ్ బాలాజీ, రమేష్, లోకి నాయుడు, జయరాం రెడ్డి, బాలాజీ ఫారెస్ట్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ఈవో సిబ్బంది, పోలీస్ బృందం రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కమల్ 'కన్నడ' వివాదం..

# ఏది మాట్లాడినా వివాదమే


'తమిళ భాష నుంచే కన్నడ పుట్టింది' అని కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్నే రేపాయి. మా భాషను తక్కువ చేసి మాట్లాడతావా? అని ఆయన నటించిన థగ్ లైఫ్ సినిమాపై కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) నిషేధం ప్రకటించింది. అప్పటికీ కమల్ వెనక్కుతగ్గలేదు. తన సినిమా కర్ణాటకలో రిలీజ్ చేయాలని కోర్టుకెళ్లాడు. అసలు ఏ ఆధారంతో అటువంటి కామెంట్లు చేశారు? సారీ చెప్తే అయిపోతుందిగా అని న్యాయస్థానం చీవాట్లు పెట్టింది.

ఏది మాట్లాడినా వివాదమే..

అప్పటికీ కమల్ క్షమాపణ చెప్పడం కాదుకదా.. అసలు కర్ణాటకలో సినిమా విడుదల చేయట్లేదని ప్రకటించాడు. తాజాగా ఈ వ్యవహారం హీరో రానా దగ్గుబాటికి వద్ద ప్రస్తావనకు వచ్చింది. రానా నాయుడు– రెండో సీజన్ వెబ్ సిరీస్ ప్రమోషన్స్‌లో కమల్– కన్నడిగుల మధ్య రాజుకున్న వివాదం గురించి రానా మాట్లాడుతూ.. అభిప్రాయాలు వ్యక్తం చేసే ప్లాట్‌ఫామ్‌గా సోషల్ మీడియా మారిపోయింది. మొదట్లో ఇలాంటి మాధ్యమాలన్నీ ఏం లేవు. ఇప్పుడు ఏది మాట్లాడినా వివాదాస్పదమవుతోంది. ప్రతీది రాజకీయం చేస్తున్నారు అన్నాడు. ఇకపోతే రానా దగ్గుబాటి, విక్టరీ వెంకటేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన రానా నాయుడు రెండో సీజన్ జూన్ 13 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

# సంక్రాంతి బరిలో మాస్ మహారాజా..

టాలీవుడ్‌లో సంక్రాంతి సినిమాలకు ఉండే క్రేజే వేరు. ఆ పండుగ వచ్చిందంటే చాలు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో బాక్సాఫీస్ వద్ద తీవ్రమైన పోటీ ఉంటుంది. ఏడాది ముందు నుంచే పొంగల్‌కు చిత్రాలు రిలీజ్ చేయాలని ప్లాన్స్ వేసుకుంటూ ఉంటారు. ప్రధాన ఈ పండగకు స్టార్ హీరోల మధ్యే పోటీ ఉంటుంది. అయితే వచ్చే ఏడాది సంక్రాంతికి ఊహించని విధంగా నవీన్ పోలిశెట్టి బరిలో నిలిచాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇప్పటికే చిరంజీవి విశ్వంభర బెర్త్ ఖాయం చేసుకోగా.. అనగనగా ఒక రాజు మూవీతో నవీన్ సైతం పోటీలోకి వచ్చేశాడు. ఈ చిత్రాన్ని డైరెక్టర్ మారి తెరకెక్కిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని టీమ్ ఇటీవల ప్రకటించింది. తాజాగా మరో స్టార్ హీరో సంక్రాంతికి సై అంటున్నారు. మాస్ మహారాజా రవితేజ పొంగల్ పోటీకి సిద్ధమయ్యారు. ఆయన కెరీర్‌లో నటిస్తోన్న 76వ చిత్రాన్ని ఇవాళ ప్రకటించారు. ఈ సినిమాకు తిరుమల కిశోర్ దర్శకత్వం వహించనున్నారు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ బ్యానర్‌లో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమాను గురువారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ నిర్మాణ సంస్థ ట్వీట్ చేసింది. దీంతో పొంగల్ బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొంది.





# నా కన్నతల్లే నాకు కన్నప్ప..

## 'మై కన్నప్ప స్టోరీ' అంటూ మోహన్‌బాబు ప్రత్యేక వీడియో



మంచు విష్ణు కథానాయకుడిగా నటించిన కన్నప్ప చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబుతో పాటు ప్రభాస్, అక్షయ్ కుమార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు మీ లైఫ్‌లో కన్నప్ప ఎవరో అంటూ ఒక వీడియోను పంచుకోండి అంటూ అభిమానులను కోరాడు. ఇందులో భాగంగా తాజాగా మోహన్ బాబు ఒక వీడియోను పంచుకున్నాడు. నా లైఫ్‌లో కన్నప్ప మా అమ్మే అంటూ ఒక వీడియోను పంచుకున్నాడు. ఒక అమాయకుడు, ఆటవికుడైన తిన్నడు(కన్నప్ప).. పరమేశ్వరుడికి తన కళ్లు ఇచ్చి చరిత్రలో కన్నప్పగా మిగిలిపోయాడు. అలాగే మన ఆకలిని తెలుసుకుని మనకు అన్నం పెట్టేది అమ్మ. మనకు ఏది కావాలంటే అది వారి శక్తికి మించి అమ్మానాన్నలు మనకు ఇస్తారు. నా దృష్టిలో మా అమ్మానాన్నలు కన్నప్పలు అని మోహన్ బాబు అన్నారు. మా అమ్మ పేరు లక్ష్మమ్మ. దురదృష్టవశాత్తు ఆమెకు పుట్టుకతోనే రెండు చెవులు వినిపించేవి కాదు. ఆ మహాతల్లికి పరమేశ్వరుడు ఐదుగురు సంతానాన్ని ప్రసాదించాడు. ఒకచోట బస్సు దిగి మేము ఇంటికి వెళ్లాలంటే.. సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. ఆ దారి కూడా అంతంత మాత్రామే ఉండేది. మాది ద్వీపం లాంటి ఊరూ.. ఆ ఊరికి వెళ్లాలంటే.. ఒక కాలువ, సువర్ణముఖి నదిని దాటితేగాని ఊర్లోకి వెళ్లలేం. అలాంటి దారిలో చెవులు వినిపించని మా తల్లి ఐదుగురిని మోసుకుంటూ ఆ దారిలోనే ప్రయాణించేది. అది ఎంత కష్టమో ఒక్కసారి ఆలోచించండి. అప్పుడప్పుడు ఈ విషయాలు తలుచుకుంటూ బాధపడేవాడిని. నా కంఠం బాగుందని అందరూ మెచ్చుకున్నప్పుడు ఈ మాటలు నా తల్లికి వినిపిస్తే ఎంత బాగుండేది పరమేశ్వరా అని ఎన్నిసార్లు వేడుకున్నానో లెక్కలేదు. నా జీవితంలో నా తల్లే నాకు కన్నప్ప అంటూ మోహన్ బాబు ఎమోషనల్ అయ్యాడు.

# పెళ్లైన తగ్గేదే లే అంటున్న అక్కినేని కోడలు



తెలుగు రాష్ట్రాల నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీకి వస్తున్నారు. కాని అందులో కొందరు మాత్రమే తమ టాలెంట్‌తో నిలబడుతున్నారు. వారిలో తెనాలి అమ్మాయి శోభిత ధూళిపాళ్ల కూడా ఒకరు. ఆరంభంలోనే అందాలతో మాయ చేసిన ఈ చిన్నది.. దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకుంది. టీనేజ్‌లోనే మోడలింగ్ రంగంలోకి వెళ్లిన శోభిత 2013లో జరిగిన మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని తృటిలో కిరీటాన్ని చేజార్చుకుంది. ఇక అదే ఏడాది మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లోనూ కంటెస్టెంట్‌గా పాల్గొంది. దాంతో శోభితకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది. 'రామన్ రాఘవ్ 2.0' అనే హిందీ చిత్రంతో నటిగా మారిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత 'చెఫ్', 'కళాకంది' వంటి బాలీవుడ్ చిత్రాలలో నటించింది. ఇక అడివి శేష్ 'గూఢచారి' మూవీతో శోభిత ధూళిపాళ్ల టాలీవుడ్‌లోకి వచ్చింది. ఈ సినిమాలో తన అందం, పర్‌ఫార్మెన్స్‌తో అదరగొట్టింది. ఈ సినిమా హిట్ అయిన శోభితకి తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. చాలా రోజుల తర్వాత 'మేజర్'తో తెలుగు చిత్రంలో కనిపించి మెప్పించిన కూడా..ఎందుకో ఈ అమ్మడికి అవకాశాలు ఇవ్వడం లేదు. శోభిత తన కెరీర్‌లో అదిరిపోయే హాట్ షో చేసింది. అలాగే, రొమాంటిక్ సీన్స్‌లోనూ నటించింది. 'మంకీ మ్యాన్' అనే హాలీవుడ్ మూవీలో ఈ చిన్నది వేశ్య పాత్రలో కనిపించింది. గ్లామర్ షోకు చిరునామాగా శోభిత ధూళిపాళ్ల ఎన్నో ఏళ్లుగా రచ్చ చేస్తుంది. అక్కినేని నాగ చైతన్యని వివాహం చేసుకొని అక్కినేని కోడలిగా మారాక కూడా శోభిత అందాలను ఆరబోస్తూ రచ్చ లేపుతోంది. ఇందులో భాగంగానే తనదైన గ్లామర్‌ను చూపిస్తూ తీసుకున్న హాట్ హాట్ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. తద్వారా ఈ బ్యూటీ తరచూ ట్రెండ్ అవుతూ నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్‌గా నిలుస్తూ ఉంటుంది. శోభిత ధూళిపాళ్ల తాజాగా తన సోషల్ మీడియా ఖాతాలో నైట్ వేర్ డ్రెస్ ధరించి రచ్చ లేపుతుంది. శోభిత షేర్ చేసిన ఫొటోలకు నెటిజన్ల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చి పిక్స్ వైరల్‌గా మారుతున్నాయి.

# ట్రావెల్ థ్రిల్లర్‌తో వస్తున్న వడివేలు, ఫహాద్ ఫాసిల్..

## ఆకట్టుకుంటున్న 'మారీసన్' టీజర్



తమిళ హాస్యనటుడు వడివేలు మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాసిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మారీసన్ ట్రావెల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు సుధీష్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ ఆర్.బి. చౌదరి నిర్మిస్తున్నాడు. కోవై సరళ, వివేక్ ప్రసన్న, సితార, పిఎల్ తేనప్పన్, లివింగ్‌స్టన్, రేణుక, శరవణ సుబ్బయ్య, కృష్ణ, హరిత, టెలిఫోన్ రాజా తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్‌ని 1957లో వచ్చిన క్లాసిక్ చిత్రం 'మాయాబజార్'లోని ఆహా ఇన్న నిలావినిలే(లాహిరి లాహిరి లాహిరిలో) అనే పాటతో కట్ చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. వడివేలు, ఫహాద్ ఫాసిల్ అనుకోకుండా బైక్‌పై ప్రయాణం చేస్తూ ఆ ప్రయాణంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. 'మామన్నన్' చిత్రం తర్వాత ఈ ఇద్దరు నటులు కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర పోస్టర్లు ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.